# శ్రీవేంకటేశ
# సుప్రభాత శృంగారం

వెనిగళ్ల సుబ్బారావు



# శ్రీ వేంకటేశ

# సుప్రభాత శృంగారం

రచయిత :

వెనిగళ్ళ సుబ్బారావు

ప్రచురణకర్త :

కనమతరెడ్డి వెంకటరామరెడ్డి

ప్రగడవరం

# రెండవ ముద్రణ గురించి
# రెండు మాటలు

ఇప్పటికి నా చేత కూర్చబడ్డ ఆరు పుస్తకాలలో మూడు మాత్రమే ముద్రించటం జరిగింది. అందులో మొదటిది "రామాయణం రంకు" రెండవది "పెళ్ళి మంత్రాల బండారం" మూడవది "శ్రీ వెంకటేశ సుప్రభాతశృంగారం." ఈ మూడూ ముద్రించిన మొదటి సంవత్సరంలోనే అమ్ముడయ్యాయి. ఇప్పటికి అనేక ముద్రణలు కావలసి ఉన్నవి కూడా.

ఎప్పటికప్పుడు పేపరు, ప్రింటింగ్ ధరలు విపరీతంగా పెరగటంవల్లా, కొన్ని సంవత్సరాలుగా ప్రకృతి చికిత్సా కేంద్ర నిర్వహణలో ఉన్నందువల్లా, ప్రకృతి చికిత్సా గ్రంధాల పరిశీలన, రోగులతో కలిగిన అనుభవాలతో "నూరేళ్ళు సుఖంగా జీవించాలంటే" అనే గ్రంథ రచనలో తలమునకలై ఉన్నందువల్లా, "కర్ణుడి చావుకు కారణాలు అనేకం" అన్న చందంగా ఈ పుస్తకాలు మరలా ముద్రించి మీకు అందించలేక పోయాను.

"అమూల్య విషయాల నెన్నిటినో మీ రచనల ద్వారా తెలిసికొన్నాం. "మా జీవిత గమనాల్ని హేతు విధానంలో మలచుకొన్నాం. "ఇంకా మీ యితర రచనల్ని చదవడానికి ఉత్సాహపడుతున్నాం." అంటూ వేల సంఖ్యలో ఉత్తరాలు వ్రాసిన మిత్రులకు క్రొత్త పుస్తకాలు గానీ, పాత పుస్తకాలుగాని కావాలంటూ అసంఖ్యాకంగా ఉత్తరాలు వ్రాసిన ఆత్మీయులందరు నన్ను మన్నించి, ఈ రెండవ ముద్రణను కూడా, సాదర దృష్టితో స్వీకరిస్తారని నమ్ముతున్నాను.

ఆరోగ్యం సరిలేకపోయినా కూడా ఆసక్తితో ఈ పుస్తకానికి తన అమూల్య సందేశాన్ని అందించిన, మహామేధావి, ప్రముఖ సంపాదకులు బహుళ గ్రంధకర్త, నిశిత విమర్శకులు, ప్రసిద్ధ హేతువాది అయిన కీ॥ శే॥ శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారికి, నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలుపుకొంటున్న—

మీ
వెనిగళ్ళ సుబ్బారావు

రేపల్లె, 22-12-88

# పరిచయం

వెనిగళ్ళ సుబ్బారావుగారు ఉభయ భాషా ప్రవీణులు. ఇతిహాస పురాణ ప్రబంధాదులను నిశితంగా పరిశీలించినవ్యక్తి. తాను నమ్మినవాటిని నిర్భయంగా, నిస్సంకోచంగా ప్రజలముందుంచగల ధీమంతుడు. కనుకనే జయదేవుని అష్టపదులు, క్షేత్రయ్యపదాలు, అన్నమాచార్యుల కీర్తనలు మున్నగు వాటిలోనున్న అశ్లీల పదాలను, పచ్చి శృంగారాన్ని అద్దం పట్టి చూపించ గలిగారు.

ఈ పుస్తకాన్ని చదివి కొందరు ఆశ్చర్యపడవచ్చు. కొందరు తమ కళ్ళు తెరవవచ్చు. మరికొందరు సుబ్బారావుగారిని పడదిట్టవచ్చు. ఏమైనాసరే ఈ రచనయొక్క ప్రాముఖ్యత పెరుగుతుందేగాని తరగదు. కారణం? మధ్యయుగాలలో నున్న పరిస్థితులు ఈనాడు లేవు. విప్రన్న చెప్పిందే వేదం అని నమ్మేవారు తక్కువ.

వైదికులొకప్పుడు శివలింగాన్ని శిశ్నదేవుడని తిట్టిపోశారు. తంత్రం పనికిమాలినదన్నారు. యజ్ఞయాగాది క్రతువులకు భిన్నమైన వాటినన్నింటినీ వ్యతిరేకించారు. అయినా, అవసరంకొద్దీ వైదికేతరమైన విగ్రహారాధనకు పూనుకొన్నారు. వేదాలకు ఆగమాలకు ముడిబెట్టారు. అటుపైన శైవ, శాక్త, వైష్ణవ ఆగమములు మకారపంచకాన్ని నియమబద్ధంచేశాయి. మద్యంసేవించి మత్స్యం మాంసం మృష్టాన్నం భుజించి, మైధునం సాగిస్తే మోక్షం లభిస్తుందనేంతవరకూ వెళ్ళింది వామాచారం.

పీత్వా పీత్వా పునః పీత్వా యావత్పతతి
ఉత్థాయచ పునః పీత్వా పునర్జన్మ నవిద్యతే
పీత్వాలింగ్య కులాచారే ప్రమదాం యౌవనోన్మదామ్
కోటి జన్మార్జితం పాపం తత్ క్షణా దేవ నాశయేత్॥

అంటూ తంత్రవాద బౌద్ధులు తాగి తందనాలాడుతూ, కామ కలాపంలో మునిగి తేలారు. కనుకనే బౌద్ధవిహారాలను ప్రజలు 'లంజదిబ్బ'లన్నారు.

బౌద్ధం వెనకడుగు వేసిన తరువాత శైవ, వైష్ణవ, శాక్తేయులు ఒకరినొకరు తిట్టుకున్నారు. ఎవరి మతాన్ని వారు సమర్థించుకుంటూ పురాణాలు వ్రాసుకున్నారు. మొత్తం పురాణాలు, ఉపపురాణాల సంఖ్య లక్షదాకా దేకింది. వాటి నన్నింటినీ కట్టగట్టి వేదవ్యాసున కంటగట్టారు.

ఒకరు ఆంజనేయుడు రామభక్తుడంటే, రాముని కొడుకని మరొకరు వ్రాశారు. శివుని కొడుకని ఇంకొకరు వ్రాశారు. వాయుదేవుని పుత్రుడని మరొకరు వ్రాశారు. ఇంతకూ హనుమంతుడెవరి కొడుకు? శివుని వీర్యాన్ని మోసుకుపోయిన వాయుదేవుడు, కేసరి భార్యయైన అంజనీదేవి గర్భంలో ప్రవేశపెట్టగా, హనుమంతుడు పుట్టాడని తేల్చివేశారు.

ఋగ్వేద కాలం తరువాత బ్రాహ్మణులు, క్షత్రియులు ఆధిక్యత కొరకు పెనగులాడిన సమయంలో, క్షత్రియులు మాకు పుట్టారని బ్రాహ్మణులు, బ్రాహ్మణులు మాకు పుట్టారని క్షత్రియులు కధలు వ్రాశారు. మేము గొప్పవాళ్ళమంటే, మేము గొప్పవాళ్ళమని కధలు వ్రాసుకున్నారు. వాటి నన్నింటినీ భారత రామాయణ భాగవతాది గ్రంధాలలో చేర్చారు.

చివరకు రాజులది పైచేయికాగా, వారి పంచనజేరిన బ్రాహ్మణ పండితులు "రాజులు దైవాంశ సంభూతుల" ని కథలు వ్రాశారు. వారివిలాసాలను ప్రలోభాలను సమర్థించారు. రాజులకంటే ఉన్నతులైన దేవుళ్ళకు రంగరంగ వైభోగాలు సమకూర్చడం మంచిదని ప్రచారం చేశారు. వాటిని విగ్రహాలు అనుభవించలేవుగాబట్టి, దేవుళ్ళ ప్రతినిధులుగా పురోహితులు పూజారులు అర్చకులు హాయిగా అన్ని భోగాలూ అనుభవించారు. కృష్ణలీలలు, విష్ణు లీలలు, రామలీలలు, శివలీలలు, స్తోత్రాలు సుప్రభాతాలు పదాలు కీర్తనలు లెక్కలేనన్ని వ్రాశారు. వీటిలో కొన్నిముద్రితమైనాయి. కొన్ని వ్రాతప్రతులు గానే వుండిపోయాయి. మేడిపండులా మెరిసిపోతున్న వీటి పొట్టచీల్చి లోపల నున్న పురుగుల్ని చూపించారు సుబ్బారావుగారు.

ఈయన విమర్శించిన కీర్తనలు, జావళీలు మున్నగువాటికీ— గంగానమ్మ కొలువుల్లో తాగితందనాలాడుతూ "లిల్లీయలో లిల్లీయలో దానిమ్మచెట్టు కింద లిల్లీయలో దానమ్మ........" అంటూ కూసే బూతులకు తేడాఏమిటి ? ఏదైనా తేడా వుంటే, అది భాషలో మాత్రమే కాని భావంలో కాదు.—

కనుకనే సుబ్బారావు గారింత ఘాటుగా విమర్శించారు. ఇలా విమర్శించడంలో ఆయన కొంత రామాయణాన్ని గురించి వ్రాసిన సందర్భాలు కూడా వున్నాయి.

రామాయణం మంచి కావ్యం కాదని, దానిని రచించిన వాల్మీకి ఆదికవి కాజాలడని సుబ్బారావుగారు వ్రాశారు. (బహుశ వాల్మీకి రామాయణానికి ఇతరులు చేర్చిన బాలకాండ, ఉత్తరకాండలను, ఇతర రామకథలను దృష్టిలో నుంచుకొని ఆయనగారిలా వ్రాసివుండవచ్చు. కాని, రాముడు భగవంతుడని వాల్మీకి చెప్పలేదు. కొన్ని సందర్భాలలో సామాన్య మానవుడుగా చూపించాడు. ఈ విషయాలను జాకోబి, వైద్యా, వింటర్ నిడ్జవంటి ఉద్దండ పండితులిది వరకే ప్రకటించారు. వాల్మీకి రామాయణంలోని అరువేల శ్లోకాలు మాత్రమే

వాల్మీకివని, తక్కిన 18 వేల శ్లోకాలు ఇతరులు వ్రాసి రామాయణంలోచేర్చిన వని విడమర్చి చూపించారు.

అయినా పురాణ పండితులొప్పుకుంటారా? వాల్మీకి రామాయణం శత కోటి శ్లోక పరిమిత మన్నారు. అందులో మనకు దక్కింది 24 వేల శ్లోకాలు మాత్రమే నన్నారు. తక్కినవన్నీ దేవ, గంధర్వాదిలోకాలలో వున్నాయన్నారు శంబుకవధ లాంటివన్నీ వాల్మీకి మహర్షి చెప్పినవేనన్నారు.

శ్రీరాముడే వేంకటేశ్వరుడు, వేంకటేశ్వరుడే శ్రీకృష్ణుడన్నారు. ఇలా తిమ్మిని బొమ్మిని—బొమ్మిని తిమ్మిని జేస్తూ కాకమ్మకథలల్లే పురాణ పండితులు సుబ్బారావుగారి విమర్శకు జవాబు చెప్పగలరా? ఆయన విమర్శించిన కీర్తనలు, పదాలు మున్నగు వాటిలో కామతృష్ణ, అశ్లీల పదాలు లేవని నిరూపించగలరా?

పారమార్థిక పరిభాష నుపయోగించి, ద్వంద్వార్థాలు విపరీతార్థాలు చెప్పి మెలికెలు తిప్పగలరేమోగాని, సూటిగా జవాబు చెప్పలేరు. బూతు పదాలను సమర్థించనూలేరు. అలా సాగింది సుబ్బారావుగారి విమర్శ. అందుకు ఆయనను అభినందిస్తున్నా—

భ వ దీ యు డు

ముక్కామల నాగభూషణం

---

గమనిక:- అనివార్య కారణాల వల్ల కొన్నిచోట్ల పొరపాట్లు దొర్లినందుకు చింతిస్తున్నాను. ఆ పొరపాట్లను సహృదయులు సవరించుకొనగలరని ఆశిస్తూ— రెండవ ముద్రణలో ఆ పొరపాట్లను సవరించుకోగలనని సవినయంగా మనవిచేసికొంటున్నాను. —రచయిత



ప్రచురణ కర్త

**శ్రీ కనమతరెడ్డి వెంకట రామరెడ్డిగారు**

ప్రగడవరం - ప॥ గో॥ జిల్లా

# పాఠక మహాశయులకు
# నమస్కారములు

## నా పేరు కనుమతరెడ్డి వెంకటరామరెడ్డి

నేను 1899 లో పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి తాలూకా, ప్రగడవరం గ్రామంలో వెంకటరెడ్డి, లక్ష్మమ్మలకు మొదటి సంతానంగా జన్మించాను. ఇప్పటికి నా వయస్సు 83 సంవత్సరాలు. నాకు ఐదుగురు కుమార్తెలు, ఒక్కడే కుమారుడు. ఆయన ఇప్పుడు చింతలపూడిలో న్యాయవాది.

మా వంశం మొదటి నుండీ పాడిపంటలకు నిలయమైంది. దైవభక్తికి పేరు మోసింది. పెద్దల నుండి పంచుకున్న కొద్ది ఆస్థితోపాటు దైవభక్తికూడ నా తల్లిదండ్రుల నుండి నాకు సంక్రమించింది. పెరుగుతున్న వయస్సుతో పోటీగా నా శరీరంలో జీర్ణించుకు పోయిన దైవభక్తికూడా పెరుగుతూ వచ్చింది. అందుకు నిదర్శనంగానే నేను ప్రగడవరంలో విష్ణుమూర్తి దేవాలయాన్ని నిర్మింపజేసి, అందులో అందమైన పంచలోహ విగ్రహాల్ని నెలకొల్పడం జరిగింది.

ఆ దేవుడి పేరుతో ప్రతి సంవత్సరం తిరునాల జరిపించే వాడిని. ఇతర తిరునాళ్ళకు, అంకమ్మ, పోలేరమ్మలాంటి జాతర్లకు ఎంతో ఉత్సాహంతో వెళుతూ వుండేవాణ్ణి.

నేను ఒక పర్యాయం తెనాలిలోని మా బావమరిది గారింటికి వచ్చినప్పుడు కవిరాజు త్రిపురనేని రామస్వామి గారితో పరిచయం కలిగింది. వారితో దేవుణ్ణి గురించి, దైవభక్తిని గురించి మాట్లాడటం జరిగింది. వారు చెప్పిన సంగతులు నాకు బాగా నచ్చాయి. అప్పటినుంచే నేను ప్రతి విషయాన్ని గురించి ఆలోచించడం మొదలుపెట్టాను.

కవిరాజు గారి దగ్గరకు వస్తూపోతూ వున్న సమయంలోనే కన్నెగంటి జగ్గయ్యగారితో నాకు పరిచయం ఏర్పడింది వారి స్నేహంతో నేను పూర్తిగా నాస్తికుడిగా మారాను. మూఢ నమ్మకాలు, మూఢాచారాలు పూర్తిగా మానటం జరిగింది.

ఆ తర్వాత నాకు ముక్కామల నాగభూషణంగారితోను, పండిత క్రొత్త సత్యనారాయణగారితోను పరిచయాలేర్పడ్డాయి. వారు వ్రాసిన కొన్ని పుస్తకాలు కూడా నేను చదివాను.

నేను ఆ రోజుల్లో చదువుకున్నది నాలుగు తరగతులు మాత్రమే. అయినప్పటికీ హేతువాద పుస్తకాలు, ఇతరపుస్తకాలు చదవటంతో పాటు, వాటిలో ఉన్న విషయాల్ని అర్థం చేసుకోటానికి కృషిచేస్తూ ఉండేవాణ్ణి. హేతువాద ఉపన్యాసా

లకు ఎంతదూరమైనా వెళ్ళి వినటం, విన్న విషయాల్నిగురించి ఆలోచించడం, వారు చెప్పిన విషయాల్ని మా గ్రామంలోని వారికి చెప్పుతూ వారితో చర్చిస్తూ వుండేవాడిని.

మా ప్రగడవరంలో అంకమ్మగుట్ట అనేపేరుతో కొద్దిపాటి కొండ ఉంది. దానిమీద కంసలాయన ఒకరు గుంటతీసి ఆ గుంటలో శివలింగాన్ని పాతేశాడు. ఇద్దరు ఆడవాళ్లు పూనకం వచ్చినట్లుగా నటిస్తూ, పెద్దగా కేకలువేస్తూ, ఇక్కడ దేవుడు వెలుస్తాడు. అందుకుగాను జంతుబలిని ఇవ్వాలనీ, లేకపోతే గ్రామానికి కీడు జరుగుతుందని ఆ ఆడగణాచారులు అరుస్తున్నారు. మా గ్రామప్రజలందరూ దున్నపోతును బలిఇవ్వటానికి ప్రయత్నాలు చేయసాగారు.

ఆ విషయం నాకు తెలిసింది. గుట్టమీదికి వెళ్ళి ఆ కంసలాయన్ని అడిగాను ఎక్కడ దేవుడు వెలిసేది అని. అతడు ఇదిగో ఇక్కడే అని ఒక ప్రదేశాన్ని చూపాడు. నాకు అనుమానం కలిగింది. ఆ స్థలాన్నిచూచి పలుగుతీసుకొని త్రవ్వటానికి ప్రయత్నం చేస్తుండగా; అక్కడ ఉన్న అనేకమంది నాకు కళ్లు పోతాయనీ, చేతులు కాళ్లు పడిపోతాయని భయపెట్టారు.

అదంతా అబద్ధం. కళ్ళుపోవు, కాళ్ళూపోవు అంటూ త్రవ్వటానికి పలుగునాటితిని గదా, అది తేలికగానే లోనికిదూరిపోయింది. అప్పుడు అర్థమైంది అదంతా ఆ కంసాలాయన బ్రత

పోయింది. అప్పుడు అర్థమైంది అదంతా ఆ కంసాలాయన బ్రత కడానికి పన్నిన పన్నుగడ అని. అప్పుడు నాకు వళ్లుతెలియని కోపం వచ్చింది. ఆ గణాచారుల్ని హెచ్చరించాను. జంతుబలి అనే మాట వచ్చిందా మీ నాలుకలు కోస్తానన్నాను.

ఆ మరుసటి రోజునుంచి పూనకాలు, పూజలు మాయ మయ్యాయి. కొంతకాలానికి ఆ అంకమ్మ గుట్టమీద శివుడిగుడి కట్టారు. ఆ గుళ్ళో పూజారి వుండటానికి వీలులేదు. ఎవరంతట వారే స్వయంగా పూజించుకోవచ్చునని చాటింపు వేయించాను. ఈనాటి వరకు ఆ గుళ్లో పూజారి లేడు. ప్రతిశివరాత్రికి పెద్ద తిరునాల జరుగుతుంది.

1978_79 సంవత్సరాలలో గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా రేపల్లె వాస్తవ్యులు, తెలుగు, సంస్కృత పండితులు, మహావక్త అయిన వెనిగళ్ల సుబ్బారావుగారు ఏలూరులోను, ఆ పరిసర గ్రామాలలోను "రామాయణం రంకు" "పూజల్లో బూతు", పెళ్లి మంత్రాల బండారం అనే పేర్లతో ఉపన్యాసాలు యిస్తున్నట్లుగ విన్నాను. వారిని కలుసుకోటానికి ప్రయత్నిం చాను. ఇంతలో చింతలపూడిలో కొందరు కుర్రవాళ్లు హేతు వాద సంఘాన్ని స్థాపించాలనే ఉద్దేశంతో వెనిగళ్ల సుబ్బారావు గారిని పిలిపించారు. ఆ రోజున వారి ఉపన్యాసం మొదటి సారిగా వినటం జరిగింది. నాకు చాల ఆనందం కలిగింది. వారు చెప్పినవన్నీ క్రొత్త విషయాలే.

ఈ నాడు దేశంలో పవిత్రంగా భావించబడుతున్న శ్రీ వేంకటేశ్వర సుప్రభాతంలోనూ, ఇతర పూజలలోను బూతు అర్థాలు ఉన్నాయన్న విషయాన్ని సుబ్బారావుగారి ఉపన్యాసం ద్వారానే విన్నాను. అంతకు ముందు నాకు పరిచయం ఉన్న పండితులెవ్వరూ పై వాటిలో బూతు అర్థాలు ఉన్నాయని చెప్పగా వినలేదు. వారి ఉపన్యాసాన్ని మా ప్రగడవరంలో కూడ ఏర్పాటు చేయాలనుకొన్నాను.

11-4-1980 రాత్రి 8 గం॥ లకు ప్రగడవరంలో వెనిగళ్ల సుబ్బారావుగారి ఉపన్యాసం ఏర్పాటు చేశాం. పురాణ గ్రంథాలు, స్తోత్రాలు, వివాహ తంతులోని నిజమైన అర్థాలు, ప్రస్తుత సమాజంలో వాటి విలువలు, సంస్కరణ ఆవశ్యకతను గూర్చి సుబ్బారావుగారు ఉపన్యసించారు. ప్రజలు వారు చెప్పే విషయాల్ని ఎంతో ఆసక్తితో విన్నారు. అనేక రకాల ప్రశ్నలు వారిని అడిగారు. ఆ ప్రశ్నలకు సుబ్బారావుగారు ఇచ్చిన సమాధానాలు ప్రజలకు నచ్చాయి. ప్రజలే సుబ్బారావు గారిని రెండోరోజు కూడా వుండి, పుట్టపర్తి సత్యసాయిబాబాను గురించి, ఇతర బాబాలను గురించి, వారు చూపే మహత్తులను గురించి కూడా వివరించవలసిందిగా కోరారు.

రెండో రోజున సుబ్బారావుగారు "బాబాల బండారం" దీని పేరుతో - సత్య సాయిబాబా కుర్రవాళ్ల నిక్కర్లు ఊడ

దీసి వారి లింగాల్ని చీకటుం దగ్గర్నుంచి వారి నిజచరిత్రల్ని విడమర్చి చెప్పారు. వారు ప్రదర్శించే మహత్తుల్ని కూడా చేసి చూపారు. మరుసటి రోజునుంచి ఎక్కడ చూసినా అదే గొడవ, అదే చర్చ, వాదోపవాదాలు. ఆ రకంగా నెల రోజుల వరకు ప్రగడవరంలో ప్రజలు సుబ్బారావుగారి ఉపన్యాసాన్ని మరువలేక పోయారు. ఫలితంగా కొందరు అభిమానులు మాకేర్పడ్డారు. అప్పటి నుంచి నాకూ, మా గ్రామంలో మరికొందరికీ సుబ్బారావు గారిమీద గురుభావం ఏర్పడింది. అందుకు గుర్తుగా నేను వారికి 1942 వ సంవత్సరంలో వావిళ్లరామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసువారు తాత్పర్య వ్యాఖ్యానాలతో ప్రచురించిన 'మనుస్మృతి'ని బహుకరించాను. అప్పటినుంచి వారికి నాకు అనేకసార్లు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూ వచ్చాయి.

1981 లో సుబ్బారావుగారు నేను వ్రాసిన ఉత్తరానికి జవాబిస్తూ "పూజల్లో బూతు, ఏదిపాపం ? ఏది పుణ్యం ? అనే పుస్తకాలు వ్రాయడం జరిగింది. వాటిని ముద్రించి ప్రజల కందించటం చాలా అవసరం. ఆ పనికి మీలాంటి వారు పూనుకొనకపోతే నా కృషికి ఫలితం లేదని" వ్రాశారు. ఆ ఉత్తరం చదివాను. ఆలోచించాను. ఒక నిర్ణయానికి వచ్చాను. నా 83 సంవత్సరాల వయస్సులో నేను చేయవలసిన మంచిపని ఇంత కంటే మరొకటి లేదని నిర్ణయించుకొన్నాను. 24-12-81 న

వెనిగళ్ల సుబ్బారావు గారికి "నేను ఒక పుస్తకం అచ్చు వేయించుతాను. ఆ పుస్తకం తీసికొని మీరు రాగలరు. నాకు 83 సంవత్సరములు. చేద్దామనుకొన్న పని తొందరలో చేయవలెను." అని వ్రాశాను.

వెంటనే సుబ్బారావుగారు ప్రగడవరం వచ్చారు. "శ్రీ వేంకటేశ సుప్రభాత - శృంగారం" అనే పుస్తకం చదివి వినిపించారు. నా కెంతో ఆనందం కలిగింది. వారి రచన నుండి ఎన్నో క్రొత్త విషయాలు తెలుసుకో గలిగాను. అయిదువేల పుస్తకాలు అచ్చు వేయించాను. అది ఈ నాటికి పుస్తకరూపం ధరించి "శ్రీ వేంకటేశ సుప్రభాతం-శృంగారం అనే పేరుతో ముద్రింపబడి మీ చేతుల్లోకి వచ్చినందుకు ఆనందిస్తున్నాను.

"భాగవతం, భాగవతం అంటారు. భాగవతం అంటే ఏమిటి ? బమ్మెర పోతరాజు వ్రాసింది భాగవతం కాదు. భార్యాభర్తల మధ్య చీకట్లో జరిగేదే అసలయిన భాగవతం. ఆ భాగోతమే ఈ సుప్రభాతంలో ఉంది ఆ నిజాన్నే ప్రజలకు తెలపాలనుకొన్నాను. పుస్తకం ప్రచురించి వారికిచ్చాను.

నా సాటి సోదర, సోదరీ మణులంతా వెనిగళ్లసుబ్బారావుగారు ఎంతో కృషిచేసి వ్రాసిన ఈ పుస్తకాన్ని చదివి అర్థం చేసుకుంటారనీ, మూఢ నమ్మకాల జోలికి పోకుండా మీ జీవితాన్ని సుఖమయం చేసుకుంటారనీ, బూతుల

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | శ్రీ | 1 |
| 2. | వేంకటేశ | 1 |
| 3. | సుప్రభాతం | 3 |
| 4. | సు ప్రజా రామ | 5 |
| 5. | నర శార్దూల | 7 |
| 6. | దుష్టుని లక్షణాలు | 11 |
| 7. | దుష్టుల్ని శ్రేష్టులుగా పొగడడం | 12 |
| 8. | శూద్రుడు | 14 |
| 9. | మహాత్ముడు అనేవాడు | 15 |
| 10. | దురాత్ముడు అనేవాడు | 15 |
| 11. | ఆకర్షణ | 21 |
| 12. | ఆలింగనం | 26 |
| 13. | చుంబనం ( ముద్దు ) | 27 |
| 14. | గిచ్చుటం ( నఖక్షతం ) | 29 |
| 15. | సురతపు చెమట | 30 |
| 16. | కామ కలహం | 33 |
| 17. | నియత | 35 |
| 18. | దెబ్బకు దెబ్బ | 36 |
| 19. | మదన యుద్ధం | 38 |
| 20. | సృష్టికార్యమే ఆరాధన | 41 |
| 21. | కామ యాగం | 43 |
| 22. | సమరతి | 46 |
| 23. | సంభోగం | 46 |
| 24. | పురుషాయితం | 47 |
| 25. | వాగను శాసనుని శాసనం | 48 |
| 26. | మంగళం | 55 |
| 27. | వైకుంఠవాసుడు శేషాద్రికిచేరిన కథ | 56 |
| 28. | తారు మారు | 59 |
| 29. | పోలికలు | 62 |

| | | |
|---|---|---|
| 30. | ఆంబోతు రతి | 67 |
| 31. | భక్తి అంటే సంభోగమే | 71 |
| 32. | కృష్ణుడు | 73 |
| 33. | బాల్యచేష్టలు | 74 |
| 34. | వ్యభిచారవేషం | 75 |
| 35. | జావళి | 79 |
| 36. | క్షేత్రయ్య పదాలు | 84 |
| 37. | వేంకటాచలం | 98 |
| 38. | వ్యభిచారచిహ్నమే గుండు గొరుగుడు | 102 |
| 39. | తిరుమల తిరుపతి | 103 |
| 40. | వేంకటేశ్వర విగ్రహం | 108 |
| 41. | మహామాత పూజ | 109 |
| 42. | తిరుపతి దేవాలయంలో సుందరాంగులు | 111 |
| 43. | బ్రహ్మ - బొమ్మ | 112 |
| 44. | పూజారుల దుర్మార్గం | 113 |
| 45. | లంజల బారు | 115 |
| 46. | తిరువీధి సానులు | 116 |
| 47. | దేవుడిపేరుతో వ్యభిచారం | 116 |
| 48. | మతంపేరుతో వ్యభిచారం | 117 |
| 49. | తిరుపతమ్మ కథ | 119 |
| 50. | బీబీ నాంచారమ్మ కథ | 122 |
| 51. | శ్రీశైల చరిత్ర | 123 |
| 52. | కోటప్పకొండ కథ | 123 |
| 53. | క్షేత్రయ్య చరిత్ర | 124 |
| 54. | అన్నమయ్య చరిత్ర | 125 |
| 55. | సుప్రభాతం కాదు, సురతశాస్త్రం | 127 |
| 56. | ఫలశ్రుతి | 128 |
| 57. | మహిమ | 129 |
| 58. | శ్రీకాకుళపు తిరునాళ్ళు | 137 |
| 59. | ముగింపు | 142 |

# విన్నపము

1957వ సంవత్సరంలో తిరుమల తిరుపతిదేవస్థానంవారు "శ్రీ వేంకటేశ సుప్రభాతం" అనే పేరుతో 56 పేజీల పుస్తకం ప్రచురించారు.అప్పటికది నాల్గవ ముద్రణ. ఆ శ్లోకాల కర్తపేరు ప్రకటించలేదు. వాటికి పం. బాలకృష్ణమూర్తిగారు ఆంధ్రటీకా తాత్పర్యాలు వ్రాశారు.

సుప్రభాతంలోని మొదటి శ్లోకం, వాల్మీకి రామాయణం బాలకాండ, ఇరవైమూడోసర్గలోని రెండవది. కాని, మంగళా శాసనం పదమూడో శ్లోకంలో మాత్రం "శ్రీమత్సుందరజామాతృ మునిమానస వాసినే" శ్రీరమ్య జామాతృ ముని (మణవాళ మహాముని) మనస్సున నివసించువాడు అనే శ్లోక అర్థాన్నిబట్టి మణవాళ మహాముని ఈ సుప్రభాతాన్ని వ్రాసినట్లుగా తెలుసుంది. ఏకవి వ్రాశాడన్నది ముఖ్యంకాదు. ఆ కవి సమాజానికి ఏరకమైన సందేశాన్ని ఇస్తున్నాడనేదే ప్రధానం.

ఆ సుప్రభాతంలో సుప్రభాతం; స్తోత్రం, ప్రపత్తి, మంగళం- అనే నాలుగు భాగాలున్నాయి. ఆ నాలుగుభాగాల్లో, ఉన్న మొత్తం శ్లోకాలు 70. వాటిలో 12 శ్లోకాలు నా వ్యాఖ్యకు తీసుకున్నాను. వాటి తాత్పర్యాలుకూడా అధికశాతం తిరుమల తిరుపతి దేవస్థానంవారు ప్రచురించిన 'సుప్రభాతం' నుండి గ్రహించినవే.

ఆ నాలుగుభాగాల్లో వున్న పన్నెండుశ్లోకాల్లో 1,6,7,8 నెంబర్లుగల శ్లోకాలు రాముణ్ణి వేంకటేశ్వరునిగా కీర్తించినవి. మిగతా ఎనిమిదిశ్లోకాల్లో ఒకటి (సు-29) ఫలశృతి వివరించినది పోగా, మిగిలినవి ఏడుశ్లోకాలు. వాటిని నేను తిరుమల తిరుపతి

వారు ప్రచురించిన సుప్రభాత శ్లోకాల నెంబర్ల ప్రకారం కాశ సు-23, సు-13, స్తో-1, సు-3, మం-12, స్తో-5 సు-28 నెంబర వరసలో తీసుకొన్నాను. ఈ క్రమంలో ఆ శ్లోకాలు చదివిన మిత్రులకు ఈ వేంకటేశ సుప్రభాతం, కామశాస్త్ర భాగోతం అనేవిషయం అర్థమౌతుంది. ఈ కామశాస్త్రాన్నే కొక్కోకశాస్త్రం, కళాశాస్త్రం, రతిశాస్త్రం, సురతిశాస్త్రం అనికూడా అంటారు.

అన్నమయ్య (28-54 పే) క్షేత్రయ్య (79-84), జయదేవుడు (35-55) లీలాశుకుడు (59-61) మొదలయినవారు మధురభక్తి పేరుతో వ్రాసిన విచ్చలవిడి పచ్చిబూతులుకూడా ఈ సుప్రభాతానికి అన్నివిధాలా మెరుగులుదిద్దినవే. ఇట్టి శృతి మించిన శృంగారాల సారాంశమే ఈ వేంకటేశ సుప్రభాతం అనటంలో అతిశయోక్తి లేదు. కనుకనే వాటిని ఆయా సందర్భానుసారంగా ఉదహరించడం జరిగింది.

ఈ పుస్తకాన్ని పూర్తిగ చదివినవారికి ఇంతవరకు ఆస్తికత్వం భక్తిముసుగులో ఎంతటి ప్రమాద భయంకరం, శీలఘాతుకం అయిన బూతును ప్రచారంచేస్తూ అమాయక జనాన్ని మోసగిస్తుందో తెలుస్తుంది. ఇటువంటి పచ్చి వ్యభిచారశృంగారాన్ని భక్తి అంటారో రక్తి అంటారో-ఆ నిర్ణయం మీదే.

ఈ రచన గురించి ఒక్క విషయంమాత్రం గట్టిగామనవి చేయవలసిన బాధ్యత రచయితగా నాకున్నది. దీనిలో చూపిన సుప్రభాతశ్లోకాలకు, వాటికి పోలికలుగా ఉదహరించిన ఇతర శ్లోకాలు చారిత్రికాంశాలు అతిశయోక్తులు ఎంతమాత్రమూ కావు. ప్రత్యేక పరిశోధనలుచేసిన సుప్రసిద్ధులు ప్రకటించినవే. నూటికి నూరుపాళ్లు సప్రమాణమైనవే.

ప్రజలలో అక్షరజ్ఞానంలేక కొందరు, అర్థజ్ఞానంలేక మరి కొందరు ఉన్నందువల్లను, దున్న యీనిందంటే దూడనడిగే స్థితిలో కాలంగడపటంవల్లను బూతును భక్తిగానమ్ముతున్నారు. భక్తి పేరుతో పుణ్యం పేరుతో యాత్రలుచేస్తూ లేని కష్టాల్ని కొని తెచ్చుకుంటున్నారు. అట్టిప్రజల్ని బూతు సాహిత్యం నుండి తప్పించి నీతిపథంలోకి నడిపించాలనే తాపత్రయంతోనే నేను ఈ రచనకు పూనుకొన్నాను. కాని, వారిని మోసపుచ్చాలనే తుచ్ఛబుద్ధితో, విపరీతార్థాలు కల్పించి మసిపూసి మారేడుకాయ చేయలేదని పాఠక మిత్రులకు సవినయంగా మనవి చేస్తున్నా.

భయం వల్లనే దెయ్యం ప్రత్యక్షమౌతుంది. ఆ దెయ్యపు రూపాంతరమే దేవత. కనుక భయంలేనివాడికి దెయ్యం కను పించదు. ఆదెయ్యపు రూపాంతరమైన దేవతకూడా ప్రత్యక్షం కాదు. అన్ని నమ్మకాలకు,మూఢవిశ్వాసాలకు మూలం భయం. భయాన్ని జయించిన వ్యక్తి దేనిని నమ్మడు.ఏమూఢవిశ్వాసానికీ లోనుగాడు. ధైర్యస్థైర్యాలతో తనజీవితాన్ని సుఖమయం చేసు కొంటాడు. ఆరోగ్యవంతుడై హాయిగా జీవిస్తాడు. అందరూ అటువంటి సుఖజీవులు కావాలనే నా ఆకాంక్ష. అదే నారచనల పరమాశయం.

"మీరచనలలో, మీప్రసంగాలలో అధికశాతం బూతునే వివరిస్తున్నారు. చెడుజోలికి పోకుండ అందులోవున్న మంచినే ప్రజలకు వినిపించవచ్చుగదా!" అనేది కొందరిప్రశ్న. ఆప్రశ్నకు నాసమాధానం-వంటచేసి ఇంటిని పరిరక్షించే ఇల్లాలు.బియ్యంలో ఉన్నరాళ్ళను, మట్టిగడ్డల్నియేరి పారేస్తుందేగాని బియ్యాన్నే రదుగదా ? అలాగే పంటలు పండించి దేశాన్ని కాపాడేరైతు

పైరులో ఉన్న కలుపు మొక్కల్ని మాత్రమే పెరికి వేస్తాడుగాని, పైరును పెరికివేయడుగదా! ఆ రైతే పైరులో ఉన్న కలుపుమొక్కల్ని తొలగించకపోతే, క్రిమిసంహారక మందులు జల్లి పైరును కాపాడకపోతే పంట ఇంటికిరాదు. వంట చేయడానికి గింజ మిగలదు. ఆకలిమంట ఆరదు.

అలాగే భక్తి ముసుగులో పూజపేరుతో, పుణ్యంపేరుతో నోముల పేరుతో, పండుగల పేరుతో, తిరునాళ్ళ పేరుతో, ఉత్సవాల పేరుతో ప్రచారమౌతున్న విచ్చలవిడి పచ్చిబూతును పాతరేయకపోతే క్రతువుల పేరుతో, కర్మకాండల పేరుతో, స్తోత్రాల పేరుతో సుప్రభాతాల పేరుతో ప్రచారమౌతున్న శ్రుతిమించిన శృంగారాన్ని బహిష్కరించకపోతే దండకాల పేరుతో ప్రచారమౌతున్న బండబూతును తొలిగించకపోతే సమాజం నీతిని కోల్పోతుంది. నీతిమాలిన సమాజం అభివృద్ధిచెందటం కష్టం. అది దేశానికి తీరనినష్టం. అందుకే ఆ నష్టానికి దూరంగా సమాజాన్ని ఉంచాలన్నదే నా ప్రగాఢవాంఛ.

బూతులకు నిలయమైన సమాజం గొఱ్ఱెలగుంపు అవుతుందేగాని, నాగరిక సమాజం అనిపించుకోదు. ఇది సత్యం. ఈ సత్యాన్వేషణే నా యీ రచనకు మూలం.

పాఠకులు ఈ పుస్తకాన్ని కాలక్షేపానికికాక కార్యసాధనకు సాధనంగా అధ్యయనంచేసి, కారు చీకటిలో కాంతిరేఖకై కొట్టుకులాడే అమాయకుల అంతరంగాల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగించగల హేతువాదులు కావాలని ఆకాంక్షిస్తున్నా.

నా యీ రచనకు ప్రముఖంగా సహకరించిన సంస్కృతాంధ్ర మహాపండితులు, ప్రముఖ నాస్తికులు అయిన పుట్టగుంట రాయప్పగారికి, ప్రముఖ రచయితలు, హేతు మానవవాదులు,

అయిన శ్రీ ఈశ్వరప్రభుగారికి, నిశిత విమర్శకులు మహారచయితలు అయిన సి. వి. గారికి, గాంధేయవాదిగా, హేతువాద రచయితగా సత్యనియమబద్ధ మానవుడిగా ప్రసిద్ధులైన యలమంచిలి వెంకటప్పయ్యగారికి, అడిగిన వెంటనే ఆనందోత్సాహాలతో నా పుస్తకానికి "పరిచయం" వ్రాసిన ప్రముఖ జర్నలిస్టులు, ప్రగతి పత్రికా సంపాదకులు అయిన ముక్కామల నాగభూషణం గారిక, బహుళగ్రంథ రచయితలు, మహా మేథావులయిన రావిపూడి వెంకటాద్రిగారికి, నా కెంతో ఉత్సాహమిచ్చి, నారచనలకు ఊతమిచ్చి మరువనిగురువుగా మదిలోనిలిచిన బాలబంధు బి. వి. నరసింహారావుగారికి, నన్ను ఆత్మీయతతో ఆదరిస్తున్న మహా పారిశ్రామిక వేత్తలు, "ప్రథమ సోషలిస్టు దేశంలో పర్యటన - పరిశీలన, నేటి ప్రపంచం, సూక్తులు" మున్నగు గ్రంథముల సంకలనకర్త అయిన చుక్కపల్లి పిచ్చయ్యగారికి. ఈపుస్తక ముద్రణకాలంలో ఆశ్రయాన్నిచ్చి నన్నాదరించిన మధుగార్డెన్స్ అధినేతలైన శ్రీకాట్రగడ్డ నరసయ్యగారి దంపతులకు, పెద్దలైన కాట్రగడ్డ మధుసూధనరావు, గద్దె నాగభూషణంగార్లకు, టైటిల్ చిత్ర రచయిత టీ.వీ. గారికి' ఇంకా నాసాటి హేతువాదులకు హేతువాద మిత్రులకు, ఎంతో ఓర్పుతో ఈ పుస్తకాన్ని ముచ్చటగా ముద్రించి యిచ్చిన శ్రీ గాయత్రీ ప్రెస్ వారికి నా కృతజ్ఞతలు తెలుపుకొంటూ-

ముత్యాలవంటి అక్షర పంక్తులతో, ముచ్చట గొలిపే చక్కటి దస్తూరితో నా రచనకు శుద్ధప్రతిని తయారుచేసి యిచ్చిన చిరంజీవులు రాంబాబు, సు.వె.రావులను ఆశీర్వదిస్తూ,

"ఉదారస్య తృణం విత్తం" అన్న సూక్తిని సార్థకం చేస్తూ, "రామాయణం రంకు"ను ప్రచురించి నా రచనలకు వెలుగుబాట నిర్మించిన కీ. శే. కన్నెగంటి జగ్గయ్యగారిస్థానాన్ని పూరిస్తూ అంతటి ధైర్య సాహసాలతో నడుంకట్టి, అంధకార బంధురంలోపడి కొట్టుకులాడుతున్న భక్తసమాజాలకు వెలుగును ప్రసాదించే నిమిత్తం ఈ సుప్రభాత శృంగారాన్ని ప్రచురించి నాకు ప్రసాదించిన, 83 సంవత్సరాల వయోవృద్ధులు, ప్రముఖ హేతువాదులు అయిన శ్రీ శ్రీ కనమతరెడ్డి వెంకటరామరెడ్డి గారికి, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలుపుకుంటూ—

బూతువాదము పోనిదే నీతి ప్రజలకు రాదురా
నీతి ప్రజలకు రానిదే జాతి ప్రగతికిఁ పోదురా

—అని విన్నవించుకొంటూ నా నాల్గవ రచన "పూజలో బూతెందుకు?" అనే గ్రంథం ద్వారా మరొక్కపర్యాయం మనం ముచ్చటించుకొందాం అని విన్నవించుకొంటూ—

క. వినఁదగు నెవ్వరు సెప్పిన;
వినినంతనె వేగపడక ♦ వివరింపఁదగున్;
గని, కల్ల నిజముఁ దెలిసిన
మనుజుఁడె పో నీతిపరుడు ♦ మహిలో .........

అనిపించుకోగల ఉత్తమగుణ సంపన్నులకే ఈ పుస్తకం ఉపకరిస్తుందని విన్నవించు కొంటూ, మీ నుంచి సెలవు తీసు కొంటున్న—

రేపల్లె
11-2-82

మీ
వెనిగళ్ళ సుబ్బారావు

# శ్రీ వేంకటేశ సుప్రభాతం

శ్రీ–పూర్వం సంపదల్ని (సిరిని) సమకూర్చే అధికారం స్త్రీలకు వుండేది. వారు సంపాదించిన సంపదలకు ఒకస్త్రీని అధికారిణిగా నియమించేవారు. ఆ స్త్రీనే అందరూ తల్లిగా గౌరవించేవారు. దానినే మాతృస్వామ్యం లేక స్త్రీస్వామ్యం అన్నారు.

సిరికి కారణమైన ఆస్త్రీనే "శ్రీ" గా మార్చారు. అందువల్లనే "శ్రీ" అనే పదానికి విష్ణువుని ఆశ్రయించినది, లక్ష్మి, సిరి, అనే అర్థాలు చెప్పారు. ఆ లక్ష్మినే 'మాతా' 'లోకమాతా' 'మహామాతా' అన్నారు. స్త్రీ పురుషునితోకలిసి జీవించటం, పురుషుడు స్త్రీతో కూడి వుండటం గౌరవసూచకంగా ఎంచబడుతుండేది. అందువల్లనే స్త్రీల పేరులకు ముందు "శ్రీమతి" అనీ, పురుషుల పేర్లకుముందు 'శ్రీ' అనీ పెడుతున్నారు. కనుక 'శ్రీ' అనేది ఆడ-మగ కలయికకు గుర్తుగా ఎంచబడు తుండేది. ఆ కలయికనే పుణ్యకార్యంగాను, అది చేయకపోతే పాపకార్యంగాను ఎంచేవారు.

**వేంకటేశ**–'వేం' అనే పదానికి 'సర్వపాపాలు' అనీ, 'కటు' అంటే 'దహించేది' అనీ అర్థాలు చెప్పారు. 'ఈశ' అంటే "ఐశ్వర్యం" అనే అర్థాన్ని నిఘంటువు నిరూపిస్తుంది.

ఎవడు ఐశ్వర్యవంతుడో అతడే అధికారిఅని 'ఈశ' పదం తెలుపుతుంది.

దాసికొడుకైన కాసులుగలవాడే రాజన్నారు ఒకనాడు.

"నావిష్ణుః పృధివీపతిః" అంటే దేవుడులేడు, రాజు వున్నాడన్నారు ఇంకొకనాడు. ఆరాజునేదేవుడుగా కీర్తించారు మరొకనాడు.

"దేవుడు దేవుండనగా
దేవుండా దివినుండి దిగివచ్చేనా ?
ఈవిగల దొరయెదేవుడు"-అన్నారు మరొకనాడు

ఈ విధంగా దేవుడెవడో తెలియక, ఎవర్ని దేవుడనాలో అర్థంకాక, ఎవరికి తోచినరీతిగా వారు వ్రాసుకొన్నారు. చెట్లుల్ని పుట్టల్ని పాముల్ని కోతుల్ని దేవుళ్లుగాభావించి పూజించినట్లు గానే పర్వతాల్నికూడా పాపాలుపోవటానికి పూజించినట్లుగా యీ క్రిందిశ్లోకం వివరిస్తుంది-

శ్లో॥ సర్వపాపాని వేం ప్రాహుః
కిటస్తద్దాహ ఉచ్యతే।
తస్మాద్వేఙ్కటశైలోఽయం
లోకే విఖ్యాత కీర్తిమాన్॥

"వేం" అనే పదానికి సర్వపాపాలనీ, "కటు" అనగా దహించేదనీ, ఆకారణంచేతనే యీకొండకు "వేంకటాద్రి"అనే పేరు లోకంలో ప్రసిద్ధమైందనీ యీశ్లోకం తెలుపుతున్నది.

"ప్రభాతకాలంలో ఎవరు వేంకటాద్రిని (వేంకటేశ్వరుణ్ణి కాదు) స్మరిస్తారో, వారు వేయి గంగాసేతు (ఆసేతుహిమాచలం

వరకు) యాత్రలుచేసిన ఫలాన్ని పొందుతారని భవిష్యోత్తర పురాణం 1 వ అధ్యాయం తెలియజేస్తుంది" అని వేంకటాచల మహాత్మ్యం, 3 వ ఆశ్వాసం వివరిస్తుంది.

ఇంక పాప పుణ్యాలను గురించి కొంచెంగా తెలుసు కొందాం.

శ్లో॥ పరోపకారః పుణ్యాయ
పాపాయ పరపీడనమ్॥

పరులకు ఉపకారంచేయటమే పుణ్యం, పరులను పీడించటమే పాపం అని యీశ్లోకం తెలుపుతుంది. బ్రాహ్మల్ని దూషించటమే పాపమనీ, బ్రాహ్మలకాళ్ళకు మ్రొక్కి, వారి కాళ్ళ దుమ్మును (బ్రాహ్మణపాద పాంసవః) నెత్తిన చల్లుకుంటే సర్వ పాపాలు నశించి పోతాయనీ, కొన్ని ధర్మశాస్త్రాలు వివరిస్తున్నాయి.

దేవాలయాల్లో వ్యభిచరించటమే పుణ్యమనీ, అదిచెయ్యక పోవటమే పాపమనీ దేవాలయాల మీది బూతు బొమ్మలు రుజువు చేస్తున్నాయి. మరి వేంకటాద్రిని స్మరించినట్టయితే, దేవాలయంలో వ్యభిచారంచేసిన పుణ్యం వస్తుందో? లేక దేవాలయంలో వ్యభిచారం చేయనందువల్ల వచ్చేపాపం వస్తుందో ? భక్తులే ఆలోచించుకోవాలి.

సుప్రభాతం—"సు" అంటే "మంచి" "ప్రభాతం" అంటే కాంతి. అంటే మంచికాంతి. సూర్యుడు ఉదయించటానికి ముందువచ్చే కాంతి. దీనినే సుప్రభాతం అన్నారు. ఈ సుప్రభాతానికే ప్రాతఃకాలం అని అర్థం చెప్పారు. ఆ ప్రాతఃకాలాన్నే మనం తెల్లవారింది అంటున్నాము.

తెల్లవారిన తరువాత నిద్రపోతున్న వ్యక్తిని లేపటం మామూలే. ఆ అలవాటు ప్రకారమే నిద్రపోతున్న రాముణ్ణి విశ్వామిత్రుడు లేపాడు. ఆ రాముణ్ణే వేంకటేశ్వరుడు అన్నారు తిరుమల తిరుపతివారు. ఆ వేంకటేశ్వరుణ్ణి లేపటానికి ఉపయోగించిన పదానికే "వేంకటేశ సుప్రభాతం" అని పేరు పెట్టారు.

ఈ సుప్రభాతాల్లో వేదాద్రి నారసింహస్వామి సుప్రభాతం, శ్రీశైల మల్లికార్జునస్వామి సుప్రభాతం మొదలైనవి ప్రసిద్ధాలు. వీటిలో శ్రీవేంకటేశ సుప్రభాతం ప్రతిరోజూ ఉదయం అయిదుగంటలకు హిందూ దేవాలయాలలో వున్న మైకుల్లోనుంచి, ప్రతిశనివారం ఉదయం 6 గం. 5 ని॥కు ఆకాశవాణిలో ప్రసారమయ్యే భక్తిరంజని కార్యక్రమంలో నుంచి ప్రసారం చేయబడుతున్నవి. అందులో మొదటి శ్లోకం-

శ్లో॥ కౌసల్యా సుప్రజా రామ
పూర్వా సంధ్యా ప్రవర్తతే।
ఉత్తిష్ఠ నర శార్దూల
కర్తవ్యం దైవ మాహ్నికమ్॥

(ఇది వాల్మీకి రామాయణం, బాలకాండ- ఇరవైమూడో సర్గలో రెండో శ్లోకం)

తాను చేస్తున్న యజ్ఞాన్ని మారీచ సుబాహులనే రాక్షసులు పాడుచేస్తున్నారనే వంకతో, వారిని చంపి ఆ యజ్ఞాన్ని కాపాడడానికిగాను విశ్వామిత్రుడు అయోధ్య నుండి రామలక్ష్మణుల్ని తీసుకువస్తాడు. చీకటి పడటంవల్ల వారు ఆ రాత్రికి సరయూనదీ తీరంలో పండుకుంటారు. తెల్లవారు జామున నిద్ర

పోతున్న రాముణ్ణి విశ్వామిత్రుడు లేపుతున్న సందర్భంలో చెప్పబడిందీశ్లోకం.

"కౌసల్యాదేవి మంచి సంతానమైన రాముడా! తూర్పు తెల్లవారుతుంది. దేవపూజ మొదలైన పగలు చేయవలసిన పనులు నెరవేర్చాలి. మానవులలో పెద్దపులి వంటివాడా! నిద్రనుండి లెమ్ము—" అని ఆశ్లోక తాత్పర్యం.

## సు ప్రజా రామ

'సు' అంటే మంచి; 'ప్రజా' అంటే సంతానం. ఈ శ్లోకంలో కవి రాముణ్ణి మంచి సంతానంగా పేర్కొన్నాడు; మంచి సంతానం అనడానికి ప్రమాణం— "బ్రాహ్మడికి బ్రాహ్మణ స్త్రీయందు, క్షత్రియుడికి క్షత్రియ స్త్రీయందు, వైశ్యుడికి వైశ్య స్త్రీయందు, శూద్రుడికి శూద్రస్త్రీయందూ వ్యభిచార దోషం లేకుండా పుట్టినవారు మాత్రమే తల్లిదండ్రుల జాతికలిగిన సజాతీయు లనబడతా రనీ, అదే ఉత్తమ సంతానానికి నిదర్శన మనీ మనుధర్మశాస్త్రము, పదో అధ్యాయంలోని, ఐదోశ్లోకం తెలుపుతుంది.

ఈ సిద్ధాంతం ప్రకారం రాముని పుట్టుకను పరిశీలిస్తే— వాల్మీకి రామాయణంలో రాముడు కౌసల్యకు పాయసంద్వారా పుడతాడు. పయస్సు అంటే పాలు; పాలతో వండిన అన్నాన్నే పాయసం అంటారు. ఇది తినే పదార్థమేగాని పిల్లల్ని కనే పురుషజాతి వీర్యం మాత్రం కాదు; కానేరదు.

ఆదిమానవుడి నుండి నేటి ఆధునిక మానవుడి వరకు స్త్రీ పురుష సంపర్కం ద్వారానే సంతానం కలగడం చారిత్రిక

సత్యం. అలా కాకుండా పాయసానికిగానీ, మరొక పదార్థానికి గానీ మానవస్త్రీకి పురుష సంపర్కం లేకుండా సంతానం కలుగుతుందని వ్రాసిన కావ్యం చరిత్రను పెడదారి పట్టించే చెడుకావ్యమవుతుంది గాని వేరుకాదు. ఆ చెడుకావ్యాన్ని ఆదికావ్యంగానూ, ఆ కవిని ఆదికవిగానూ ప్రచారం చేయడమేగాక, ఆకావ్యాన్ని చారిత్రిక గ్రంథమని వాదించేవారి మూర్ఖత్వాన్ని చింతించాలి.

పాయసానికి పిల్లలు పుట్టుటం నిజమైతే, దశరథుడి తాత ముత్తాతలలో ఒకడైన సుదాసుడనే పేరుగల కల్మాషపాదుడు ఋతుమతి అయిఉన్న తనభార్య మదయంతిని తన కులగురువైన వసిష్ఠుడికి అప్పగించి, పుత్రభిక్షపెట్టి తన రాజ్యాన్ని నిలుప మని ప్రార్థించటం జరిగింది. (వాల్మీకి రామాయణం ఉత్తరకాండ 78 సర్గ; విష్ణుపురాణం వచనం- 162 పేజి) ఆ వసిష్ఠుడు వరప్రభావంతోగాని, మంత్రమహిమతోగాని, పాలతోగాని, పాయసంతోగాని పుత్రుల్ని పుట్టించకుండా, ఎకాఎకిని మదయంతికి మదన క్రీడతో కడుపు చేశాడని భాగవతం తెలుపుతుంది. అందుకు నిదర్శనం—

"ఆదికారణముగ బుత్రా
భ్యుదయముచే నా సుదాసు భూపాలునకుం
దదనుమతి నవ్వసిష్ఠుడు
మదయంతికి గడుపుజేసె మదనక్రీడన్"

(భాగవతం. నవమస్కంధం)

ఆనాటి ఆచారం ప్రకారం రాముడు దశరథునికి క్షేత్రజ పుత్రుడవుతాడు. భర్త అంగీకారంతో భార్య పరపురుషుడితో రంకు చేయగా పుట్టిన పుత్రుణ్ణి క్షేత్రజ పుత్రుడంటారు.

ఆనాటి సమాజంలో క్షేత్రజపుత్రుల్నే గాక, భర్తకు తెలియకుండా రంకుమగడికి పుట్టిన పుత్రుణ్ణికూడా 'గూఢోత్పన్నుడు' అనే పేరుతోనూ, పెళ్ళికాకముందు రంకుమగడికి పుట్టిన పుత్రుణ్ణి 'కానీనుడు' అనే పేరుతోనూ, వివాహానికి పూర్వమే మరొకడితో కడుపు చేయించుకుని ఉన్న స్త్రీని పెళ్ళాడిన వాడికి పుట్టిన పుత్రుణ్ణి 'సహోఢజుడు' అనే పేరుతోనూ, వితంతువును వివాహం చేసుకున్న వ్యక్తికి ఆమె మొదటి భర్తవల్ల పుట్టిన పుత్రుణ్ణి 'పౌనర్భవుడు' అనే పేరుతోనూ ఉత్తమ సంతానంగా పరిగణించారు.

కాని, నేటి సమాజంలో ఆ సంతానం ఉత్తమ సంతానం కాకపోగా, అధమ సంతానంగాను, నీచ సంతానంగాను, రంకు సంతానంగాను, తుచ్ఛ సంతానంగాను భావిస్తారు. (ఇటువంటి) ఈరోజుల్లో రంకుతనానికి పుట్టిన రాముణ్ణి "కౌసల్యా సుప్రజా రామ" అంటూ కీర్తించడం నేటి సమాజానికి అవమానం. నేటి ఉత్తమ సంతానానికి కళంకం. నేటి భార్యాభర్తల వ్యవస్థకే మచ్చ అనక తప్పదు. నాటి చెడు సంతానాన్ని దేవునిగా, అవతార పురుషునిగా ఆరాధిస్తున్నప్పుడు నేటి దంపతులకు కలిగిన ఉత్తమ సంతానాన్ని ఏరకంగా భావించాలో పాఠకులు ఆలోచించాలి.

## నరశార్దూల

అలాగే ఈ శ్లోకంలో 'నరశార్దూల' అనే పదాన్ని రాముని కి విశేషణంగా ఉపయోగించడం జరిగింది. 'మనుషులలో పెద్దపులి వంటివాడా' అని ఆ పదానికి అర్థం. శార్దూలం అనే

పదానికి హింసించే స్వభావం కలది- పెద్దపులి అని అమరకోశం చెప్పుతుంది. హింసించే స్వభావం గల పెద్దపులితో రాముణ్ణి పోల్చాడు వాల్మీకి.

పెద్దపులి అంటేనే మనుషులకు చచ్చేంత భయం. అందుకు కారణం అది క్రూరమృగం కావడమే. పైపెచ్చు అది దొంగ చాటుగా ఏపొదమాటునో నక్కి, ఏచెట్టుచాటునో పొంచి అమాంతంగా జీవుల మీదపడి ప్రాణాలు తీసే క్రూరస్వభావం కలది కావడం మరో విశేషం. అందుకే ఏ బ్రాహ్మడూ నరమేధం, అశ్వమేధం, అజమేధం, గోమేధం చేయించిన దాఖలాలున్నాయి; కాని, శార్దూలమేధం చేయించిన దృష్టాంతాలు చరిత్రలో కనిపించవు.

మృగరాజైన సింహంతోనో, గజరాజైన ఏనుగుతోనో రాముణ్ణి పోల్చకుండా క్రూరమృగమూ, దొంగ చాటుగా హింసించే స్వభావము గల శార్దూలంతో రాముణ్ణి కవి ఎందుకు పోల్చాడు? అనే సందేహానికి రామభక్తులైన పండితులు కొందరు 'నరశార్దూల' అనే పదంలో నరపదానికి శార్దూలపదం ఉత్తర పదం కావడం చేత శార్దూల పదానికి 'శ్రేష్ఠమైన' అనే అర్థాన్ని చెప్పుకుని రాముడు నరశ్రేష్ఠుడు- అదే కవిభావం అంటున్నారు.

కవిభావం ఏదైనా, పక్షపాత వైఖరిని అవలంబించే పండితులు ఏ అర్థాన్ని కల్పించుకున్నా-

'మదపుటేనుగు వంటి పరాక్రమశాలి' అయిన వాలిని చూసి, శరీరమంతా ముచ్చెమటలుపోసి, పిల్లకోతిలా చిందులు వేసి, చేతులూ కాళ్ళాడక చెట్టుచాటునచేరి వాలిని చంపిన రాముణ్ణి—(కిష్కింధా-16సర్గ)

తనకేమి అపకారం చేయని తాటకి రెండు చేతులూ నరకగా, ఆక్రందన చేస్తూ క్రిందపడిపోయి రొప్పుతున్న ఆమె చెవులు, ముక్కు కోయించిన రాముణ్ణి—(బాల-26 సర్గ)

"ఓయీ! జడలతో తాపసిలా వున్నావు. భార్యను దగ్గర పెట్టుకుని కాముకుడిలా కనబడుతున్నావు. శర చాపాలతో క్షత్రియునిలా వున్నావు. రాక్షసులు తిరిగే ఈ మా ప్రదేశాని కెందుకొచ్చావు ? నిజం చెప్పు"- అంటూ నిగ్గదీసి తనదొంగవేషాన్ని, తనకపట ప్రవర్తననూ పసిగట్టి ప్రశ్నించిన శూర్పణఖ ముక్కు చెవులు కోయించిన రాముణ్ణి (అరణ్య-18 సర్గ)

అయోముఖి అనేపేరుగల ఆడమనిషి ముక్కు, రెండు చెవులతో పాటు, ఆమె రెండు స్తనాల్నికూడా కోయించి, ఆమెను చిత్రహింసలపాల్జేసి, ఆస్త్రీ- పండువంటి నిండు జీవితాన్ని సర్వనాశనంచేసి, సమస్త స్త్రీజాతికే తీరని కళంకాన్ని ఆపాదించిన రాముణ్ణి (అరణ్య - 69 సర్గ)-

ముక్కు చెవులు కోశారు అన్నచోట స్తనాలు, పెదవులు కోశారని అర్థం అట. అసలు శాస్త్రప్రకారం కోయవలసినవి చన్నులు, పెదవులు అనీ- ముక్కు,చెవులు "స్తనోష్ఠముల కుపలక్షణమని" ఆంధ్రవాల్మీకి రామాయణం ( అరణ్య-18 సర్గ, 305 పద్యవ్యాఖ్య) తెలుపుతుంది.

"నీ రాజ్యంలో ఇప్పుడొక శూద్రుడు తపస్సుచేస్తున్నాడు. అందువల్లనే ఈ బ్రాహ్మడి కొడుకు అకాలంలో మరణించాడు. ఆ తపస్సుచేస్తున్న శూద్రుని తల నరికితే, ఈ చచ్చిన బ్రాహ్మడి

కొడుకు బ్రతికి లేస్తాడు". అన్న నారదుని మోసపు మాటల్ని నమ్మి..నిస్వార్థంతో తపస్సు చేసుకుంటున్న శంబుకుని తలను నిర్దాక్షిణ్యంగా నరికిన రాముణ్ణి (ఉత్తర-89 సర్గ)-

పితృవాక్య పరిపాలన అనేపంకతో,దండకారణ్యానికివచ్చి తనకు హానిచేయని, విరోధులుకాని రాక్షసుల్ని చంపుతానని బ్రాహ్మలకు మాటిచ్చి, కబంధ, ఖర, దూషణాది అనేకమంది బ్రాహ్మణేతరుల్ని క్రూరంగాహత్యజేసిన రాముణ్ణి(అరణ్య-4.26, 27,30 సర్గలు)

కందమూలాలు మాత్రమే భుజిస్తానని శపథంచేసి (అయోధ్య-20 సర్గ) పందిమాంసం ముక్కల్ని మెక్కడమేగాక, దున్నమాంసాన్ని, దుప్పి మాంసాన్ని, పిట్టల్ని, చాపల్ని, రొయ్యల్ని, ఉడుముల్ని సైతం కాల్చుకుతిన్న రాముణ్ణి (అరణ్య 47,73 సర్గలు)-

ఏకపత్నీవ్రతం పేరుతో ఎంతోమంది స్త్రీలతో క్రీడించిన రాముణ్ణి(అయోధ్య-8సర్గ, 11 శ్లోకం,సుందర-28సర్గ,14శ్లోకం, యుద్ధ-21 సర్గ,2శ్లోకం, ఉత్తరకాండ'మాతరశ్చైవ'అనేశ్లోకం)-

అర్ధరాత్రి సమయంలో తమభార్యాబిడ్డలతో పండుకొని నిద్రపోతున్న లంకా నగరవాసుల్ని సజీవదహనం చేయించిన రాముణ్ణి, మండుతున్న మంటల్లోనుండి ఒళ్లుకాలిన ఆడవాళ్లు, గర్భవతులు, చంటిబిడ్డల్ని చంకనవేసుకున్న స్త్రీలు, వృద్ధులు పెడబొబ్బలు పెడుతూ, ఆర్తనాదాలుచేస్తూ ప్రాణభయంతో బయటకు పరుగులుదీస్తున్న వారిని కర్కశంగా అడ్డగించి పాశవికంగా సజీవదహనం చేయించిన రాముణ్ణి (యుద్ధ:75 సర్గ 15-20 శ్లో).

పక్కా త్రాగుబోతైన రాముణ్ణి (ఉత్తర-39,42,56 సర్గలు) "నరశార్దూల" అని సంబోధించాడుకవి. ఇంతవరకూ వివరించిన వన్నీ శార్దూల లక్షణాలేగాని, శ్రేష్ఠుడి లక్షణాలెంత మాత్రమూ కావు- కానేరవు.

## దుష్టుని లక్షణాలు

దయలేకపోవడం, కారణంలేకుండా ఇతరుల్ని హింసించడం, పరుల ధనానికి, పరస్త్రీలకూ ఆశపడడం, ఆడినమాట తప్పటం, మద్యపానం చేయడం, కోపం, గర్వం, అహంభావం కలిగిఉండడం, తృప్తిలేకపోవడం, సోమరితనం- ఇవన్నీ సోమరుల స్వభావసిద్ధమైన గుణాలని సుభాషితాలు, నీతిశతకాలు, రామాయణ మహాభారతాలందలి సమయ నీతులు.

ఈదుర్జన లక్షణాలన్నీ అవతారపురుషునిగా ఆరాధింపబడుతూ, దేవునిగా పూజలందుకొంటున్న రామునికున్నాయి. ఇటువంటి దుష్టలక్షణాలుగల రామునికి విశేషణంగా ఉపయోగించిన "నరశార్దూల" పదానికి మహాపండితుల్ని, మహాకవుల్ని, కవిరాజ, కవిసామ్రాట్టులను అలావుంచి, ఏకొంచెం ఆలోచించగలవారైనా, ఏకాస్తపరిజ్ఞానం కలవారైనా, మానవులలో శ్రేష్ఠుడని ఆ నరశార్దూలపదానికి అర్థం చెప్పగలరా ?

ఇన్ని దుష్టలక్షణాలు గల పెద్దమనిషిని శ్రేష్ఠుడనటం జరిగితే, అతడినే అవతారపురుషునిగా ఆరాధించటం సమంజసమైతే, అతడినే దేవునిగా పూజించటం భావ్యమనుకుంటే, ఇక దేవుడనేపదానికి అర్థంఏమిటి? శ్రేష్ఠుడనడానికి నిదర్శనంఏమిటి? ఆదర్శపురుషుడనడానికి ఆధారం ఏమిటి ? ఉన్నత మానవుడన

డానికి ఉనికిఏమిటి ? కొంచెం ఆలోచించండి. మీ వివేకాన్ని ఉపయోగించండి.

## దుష్టుల్ని శ్రేష్ఠులుగా పొగడడం

"పూర్వం దేవతలకు రాక్షసులకు(ఆర్యులకు-ద్రవిడులకు) యుద్ధాలు జరిగేవి. ఆయుద్ధాల్లో దేవతలకు సహాయంగా వెళ్ళిన రాజుల్ని స్వర్గానికి తీసుకుపోయి గౌరవించేవారు. ఆగౌరవంలో ప్రధానమైంది రంభా సంభోగం. ఆ రంభా సంభోగానికి ఆశపడి రాక్షసుల్ని మాయోపాయాలతో చంపిన వారినందరినీ విష్ణు మూర్తులుగాను, విష్ణుమూర్తి అవతారాలుగాను పొగిడారు. (దేవ రహస్యాలు, పేజి నెం-40)

అలాపొగడబడిన వారే యజ్ఞయాగాది క్రతువులు నిషేధించిన తండ్రిని, బ్రాహ్మలమాటలునమ్మి చంపిన మహాకిరాతకుడైన పృథుచక్రవర్తీ,బ్రాహ్మలమేలుకొరకు అన్యాయంగా శంబుకుని, రాక్షసులను, స్త్రీలను, చివరకు కట్టుకున్న భార్యనికూడా అనుమానించి అనేక అవస్థలపాలేసి, చివరకు జీవితంపై విరక్తి గలిగి ఆమె ఆత్మహత్య చేసుకుని మరణించడానికి కారకుడైన రాముడూ, తండ్రిమాటనమ్మి కన్నతల్లి తలను నిర్దాక్షిణ్యంగా గొడ్డలితో నరికిన మహాక్రూరుడైన పరశురాముడూ, శూద్రుడనే పేరుతో సూతమహామునిని చంపిన (విష్ణుమూర్తి తెల్ల వెంట్రుకకు పుట్టిన) బలరాముడూ, బ్రాహ్మల దాసులైన పాండవుల పక్షంచేరి,మాయోపాయాలతో కౌరవుల్ని చంపించిన(విష్ణుమూర్తి నల్ల వెంట్రుకకు పుట్టిన) శ్రీకృష్ణుడూ మొదలైన దుష్టుల్ని శ్రేష్ఠులుగా పొగడుతూ పురాణాలు వ్రాశారు, స్తోత్రాలుచేశారు,

సుప్రభాతాలు పలికారు. అదే వేంకటేశ స్తోత్రంలోని ఈక్రింది శ్లోకం-

శ్లో॥ అపనీతనయా కమనీయకరం
రజనీకర చారు ముఖాంబురుహమ్।
రజనీచర రాజ తమో మిహిరం
మహనీయమహం రఘురామమయే॥ ....7

భూదేవి కూతురైన సీతాదేవికిబాగానచ్చిన అందగాడవు, చందమామ వంటి అందమైన ముఖం గలవాడవు, రాక్షసరాజైన రావణుడనే చీకటికి సూర్యుని వంటివాడవు. మహాత్ముడవు ఐన రఘురామా! నిన్నే పొందుతున్నాను - అని ఈ శ్లోకానికి అర్థం.

బ్రాహ్మల మేలుకోసం రాముడు చేయరాని, చేయకూడని దుర్మార్గాలెన్నో చేశాడు. అమాయక ప్రజల ప్రాణాలు తీశాడు. వారి ఆస్తులు కొల్లగొట్టి బ్రాహ్మలకు ధారపోశాడు. అటువంటి రాముణ్ణి పొంద వలసింది, మహాత్ముడని పొగడ వలసింది, అవతార పురుషునిగా ఆరాధించవలసింది వైదిక బ్రాహ్మలు మాత్రమే! కాని, వారు అలా చేయరు. ఎందువల్లనంటే?

వజ్రాన్ని వజ్రంతోనే పగలగొట్టా లనేది వారి రాజనీతి. ముల్లును ముల్లుతోనే తీయాలనేది వారి మూల సూత్రం. శూద్రుల్ని శూద్రులతోనే చంపించాలనేది వారి ఎత్తుగడ. అందుకుదాహరణగా విభీషణుడు తన అన్న అయిన రావణుని చంపించడం, పృథు చక్రవర్తి తన కన్నతండ్రినే ఖూనీ చేయడం, అలాగే శూద్రుడైన రాముడు తన సోదర జాతినే చిత్రహింసల

పాల్జేసి "అన్నమో రామచంద్ర" అని ఆక్రోశించేటట్లు చేయడం మొదలైనవి.

ఉపకారం చేసిన వ్యక్తిని గౌరవించడంలో తప్పు లేదు. అట్టడుగువారి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తిని సేవించటం కూడా దోషం కాదు. కులం లేని, మతం లేని మహోన్నత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేసిన నవయుగ నిర్మాతలను నిరంతరం స్మరించడం కూడా పొరపాటుకాదు; కాని, పనిగట్టుకొని బ్రాహ్మల సుఖజీవనం కోసం యజ్ఞ యాగాది వ్యభిచార వృత్తులకు నిలయమైన వైదిక మతాభివృద్ధి కోసం అట్టడుగు ప్రజల పొట్టలుకొట్టిన రాముణ్ణి ఆ అట్టడుగు వారే ఆరాధించడం అపచారం కాదా ? ఆ నిమ్న జాతుల వారే పూజించడం పొరపాటు కాదా ? ఆ చిత్రహింసల పాల్జేయ బడినవారి సంతతి వారే సేవించడం మూర్ఖత్వం కాదా ? ఆలోచించండి.

## శూద్రుడు

"కృష్ణోవర్ణః శూద్రః" నల్లని రంగు గలవాడు శూద్రుడని విష్ణు పురాణం, స్మృతిరత్నాకరం, భాగవతం, నారద పురాణం మొదలైనవి తెలుపుతున్నాయి. అసూయాద్వేషాలు లేకుండా బ్రాహ్మలకు ఊడిగం చేయడానికే, బ్రహ్మ శూద్రుల్ని పుట్టించినట్లుగా మనుస్మృతి, హారీతస్మృతులు తెలుపుతున్నాయి. (పూర్తి వివరాలకు పెళ్ళి మంత్రాల బండారం, 140 - పేజి చూడండి)

రాముడు నీలమేఘ శ్యాముడు (అంటే కారుమబ్బువంటి శరీరపు రంగుగలవాడు) — అని రామాయణం, ఇతర

స్తోత్రగ్రంధాల్లోనుండి కూడా అనేక ఉదాహరణలు చూపవచ్చు. కారుమబ్బులు కమ్మినపుడు లోకమంతా చీకటి అవుతుంది. ఆ చీకటి రంగే రాముని శరీరపు రంగు. పైపెచ్చు అతగాడు బ్రాహ్మలకు దాసుడు కావడంవల్ల కూడా రాముడు సశాస్త్రీయమైన శూద్రుడుగా ఋజువవుతున్నాడు. ఇటువంటి శూద్రుణ్ణి, బ్రాహ్మలకు తప్ప ఇతరజాతులకు కొంచెమైనా మేలు చేయక పోగా కీడు చేసిన రాముణ్ణి మహాత్ముడనడం జరిగింది.

## మహాత్ముడు అనేవాడు

"మనస్యేకం, వచస్యేకం,
కర్మణ్యేకం మహాత్మనాం"

మనస్సులో ఏది తలుస్తాడో అదే చెబుతాడు. ఏది చెబుతాడో అదే చేస్తాడు. అతడే మహాత్ముడు. ఆ మహాత్ముడికి ప్రపంచమే యిల్లు. ప్రజలే సంతానం. అతణ్ణి లోకమంతా ఆరాధిస్తుంది.

## దురాత్ముడు అనేవాడు

"మనస్యన్యత్, వచస్యన్యత్
కర్మణ్యన్యత్ దురాత్మనాం"

మనస్సులో తలచేదొకటి, బయటకు చెప్పేది మరొకటి, ఆచరించేది వేరొకటి— ఇవి దురాత్ముని లక్షణాలు. దురాత్ముడికి ప్రపంచంతోగాని, ప్రజల కష్టనష్టాలతోగాని సంబంధం ఉండదు. ఏదో ఒక జాతికి బానిసై, హింసతో కూడిన జీవితాన్ని గడుపుతాడు. ఈ లక్షణాలు రాముడికున్నాయ్. అటువంటి రాముణ్ణి

శ్లో॥ అభిరామ గుణాకర దాశరథే
జగదేక ధనుర్ధర ధీరమతే।
రఘునాయక రామ రమేశ విభో
వరదో భవ దేవ దయాజలధే॥ ....6

"మనోహరమైన మంచి గుణాలకు నిలయుమైనవాడా! దశరథుని కుమారుడవైన ఓ రాముడా! నీవు ఒక్కడివే ప్రపంచంలో ధనుస్సును ధరించినధీరుడవు; ఓ రామా! ధైర్యం గలవాడా! రఘువంశ శ్రేష్ఠుడా! రామా! లక్ష్మీపతీ! దయా సముద్రుడా! స్వామీ! దేవదేవా! వరాలిచ్చి మమ్మలను కాపాడుము."

ఎన్నో చెడుగుణాలు గల రాముణ్ణి ఈ రకంగా పొగడటం, అమాయక ప్రజల్ని మోసగించడం కాదా? దుర్గుణాలు తప్ప, సుగుణం ఒక్కటైనా లేని రాముణ్ణి గొప్పవాడు అనడంకన్న మోసం మరొకటుంటుందా? ఇంతకన్న నయ (నీతి) వంచన వేరొకటుంటుందా? ఇటువంటి సుప్రభాతాలవల్ల దేశం ముందడుగు వేస్తుందో - వెనకడుగు వేస్తుందో కాస్త ఆలోచించండి.

నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా మార్చి అమాయకుల్ని మోసగించడానికి జరిగిన అనేక ప్రయత్నాల్లో ఈ సుప్రభాతంకూడా ఒకటి అనడానికి నిదర్శనం ఈ శ్లోకంలో రాముణ్ణి ధైర్యం గలవాడా- అనడమే.

చెట్టుచాటునచేరి వాలిని చంపడం ధైర్యం గలవాడి లక్షణమా! ఆలోచించండి.

పాముకు పాలుపోస్తే విషం అభివృద్ధి చెందుతుందిగాని తగ్గదు ; అలాగే దుష్టుల్ని పూజిస్తే దుష్టలక్షణాలు పెరగడం, మూర్ఖత్వం అధికం కావడం జరుగుతుంది.

"స్వతంత్రంగా వ్యవహరించడం, మానసిక దౌర్బల్యాన్ని చూపినపుడు తండ్రినైనా ధిక్కరించడం, ధర్మవిరుద్ధంగా వర్తించమనిబోధించిన గురువు మాటనైనా త్రోసిపుచ్చడం- ఇవి ధీరుని గుణాలు. ఈవిధమైన ధీరునిగుణాలు రామునిలో కలికానికైనా కానరావు. అందువల్లనే, ఆయన తండ్రిని ఏడ్పించాడు, తల్లిని ఏడ్పించాడు, భార్యను ఏడ్పించాడు, తమ్ములను ఏడ్పించాడు, తమబ్రతుకు తాముబ్రతుకుతున్న ఆటవికులను ఏడ్పించాడు; చివరికి అందరినీమించి తానేడ్చాడు! తుదకు సరయూనదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు." (సీతజోస్యం, నార్ల వేంకటేశ్వరరావు పేజీ నెం. 128)

అందరినీ మించి తానే ఏడ్చాడు అనడానికి నిదర్శనం కావాలనుకొన్నవారు రాముడే స్వయంగాచెప్పుకొన్న ఈక్రింది విషయాన్ని పరిశీలించండి.

"ఈ భూమ్మీద నావలె పాపాలు చేసినవాడు నేనుతప్ప మరొకడుండడు. అందువల్లనే దుఃఖం మీద దుఃఖం వచ్చి నా గుండెలను నా మనస్సును బ్రద్దలు కొడుతుంది.

నేను పూర్వజన్మలో కావాలనే అనేకసార్లు పాపాలు చేసి ఉంటాను. ఆ పాపాలన్నీ ఇప్పుడు నన్ను బాధిస్తున్నాయి. ఆ ఫలితంగానే నాకు రాజ్యంపోయింది. స్వజనులందరినీ వదలి పెట్టాను. మాఅమ్మకౌసల్యాదేవితో నాకుఎడబాటుయింది. తండ్రి

దశరథుడు చనిపోయాడు. ప్రాణప్రదమైనసీత ఎడబాటుయింది. వీటన్నిటిని ఆలోచిస్తుంటే దుఃఖం నన్ను ముంచి వేస్తుంది". ( వాల్మీకిరామాయణం, అరణ్య-63 సర్గ ) ఇలా విలపించిన రాముణ్ణి ఏ కోరికలు తీర్చుకోవటానికి దేవునిగా ఆరాధించాలో కాస్త ఆలోచించండి.

రాముడికి సీత ఏమవుతుంది ?

వావివరుసలు లేని వ్యవస్థనుంచి ప్రారంభమైన మానవ జాతి, వావివరసలతోనూ, నీతి నియమాలతోనూ, సంఘుకట్టు బాట్లతోనూ మనుగడ సాగించేవరకు వచ్చింది. అటువంటి నీతి నియమాలుగల, వావివరుసలు పాటించే నేటిసమాజానికి, తల్లికీ, కూతురికి ఒకేభర్త అనే అనాగరిక అరాచకాన్ని బోధించే వేంకటేశ ప్రపత్తిలోని 8వ శ్లోకం, దాని తాత్పర్యం పరిశీలించండి. రాముడికి సీతఏమౌతుందో బోధపడుతుంది.

శ్లో॥ "లక్ష్మీ మహీ తదనురూప నిజానుభావ
నీలాది దివ్యమహిషీ కరపల్లవానామ్।
ఆరుణ్య సంక్రమణతః కిల సాంద్రరాగౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణంప్రపద్యే"॥ 8

తా॥ శ్రీదేవి, భూదేవి, వీరివంటి మహిమగల నీలాదేవి మొదలైన పట్టపురాణులు పాదసేవ చేస్తున్నప్పుడు, వారిలేత చిగుళ్ళవంటి చేతుల ఎర్రనిరంగు కాళ్ళమీద పడడం వల్లనేమో అన్నట్లుగా ఎర్రనైన వేంకటేశ్వరుని పాదాలను శరణువేడు తున్నాను. అని ఈ శ్లోక తాత్పర్యం. (వాస్తవానికి వేంకటేశ్వరుని పాదాలుమొదలు తలపర్యంతం కరిమేహశరీరం. అంటే బొగ్గురంగు ) అది వ్యాధికూడా కావచ్చు.

శ్రీదేవి, భూదేవి, నీలాదేవి అనే ముగ్గురుభార్యలు విష్ణు మూర్తికి ఉన్నట్లుగా పురాణాలు తెల్పుతున్నాయి. విష్ణుమూర్తి అవతారమే వేంకటేశ్వరుడని ఈ శ్లోకంవల్ల తెలుస్తుంది. వేంకటేశ్వరునకు పద్మావతి, అలవేలుమంగమ్మ, బీబీనాంచారమ్మ అనే పేర్లుగల ముగ్గురు భార్యలున్నట్లుగ "మన ఆలయముల చరిత్ర" (అనుబంధం-1.20 పేజి) తెలుపుతుంది.

ముగ్గురు భార్యలుండగా సాక్షాత్తు విష్ణుమూర్తి భార్యతే వేంకటేశ్వరునికి సేవలుచేస్తున్నట్లుగా ఈ శ్లోకం తెలుపుతుంది. అలాగే రాముణ్ణి కూడా విష్ణుమూర్తి అవతారంగానేకాక "రామా రమేశ" "రామా లక్ష్మీపతీ!" అంటూ సంబోధించటం జరిగింది. స్తోత్రంలోని 6 వ శ్లోకంలో ఒక శ్లోకంలో "అవనీతనయా" భూదేవికూతురైన సీతాదేవికి నచ్చినవాడవంటూ ఈ శ్లోకంలో ముగ్గురుభార్యలతో- అంటే లక్ష్మి, భూదేవి, నీలాదేవులతో పూజింపబడుతున్నట్లుగా ఉన్నది.

రామునితండ్రి, తాత, ముత్తాతలకు వందలకొలది భార్య లున్నట్లుగా పురాణాలు ఘోషపెడుతున్నా. ఆ సత్యానికి, ఆ సంప్రదాయానికి వ్యతిరేకంగా రాముణ్ణి ఏకపత్నీవ్రతస్తునిగా ప్రచారం చేయడానికే వాల్మీకిరామాయణంలో ప్రయత్నించటం జరిగింది.

ఆ ప్రయత్నానికి వ్యతిరేకంగా ఈ శ్లోకంలో రాముణ్ణి లక్ష్మీపతిగా చేశారు. ఆపైన భూదేవి, నీలాదేవి అనే మరోఇద్దరు భార్యల్నికూడా అంటగట్టారు. రాముడే రమేశుడైనపుడు(లక్ష్మీ మొగుడు) రమేశుడైన రాముడికి భూదేవి, నీలాదేవి అనేవారు కూడా భార్యలేనని ఈశ్లోకం తెల్పుతున్నపుడు, రాముని ఏక

పతివ్రతం ఏగంగలో కలుస్తుంది ? భూదేవి రాముడి భార్య అయినపుడు ఆభూ దేవి కూతురైన సీత రాముడికి ఏమౌతుంది ? ఆలోచించండి రామభక్తులు.

ఇటీవల ఆంధ్రపత్రికలో "కన్నకూతురునేచెరచినతండ్రి" అన్నశీర్షికతో వార్తముద్రించటం జరిగినది. కాని కన్నకూతురుతో కామదాహం తీర్చుకున్న బ్రహ్మను దేవునిగా పూజించే భక్తులే పైవార్తనుచదివి కళ్ళవెంట నీరుకార్చారు. పళ్ళుపటపట నూరారు. నోటికివచ్చినట్లు తిట్టారు. "పుణ్యభారతావనికి ఆఖరి రోజులు సమీపించా"యసి ఎంతోవాపోయారు.అంటేయీనాటి సమాజంలో అదిచేయరాని, నోటితో చెప్పనలవికాని ఘోరకృత్యమనేగదా ? వారిబాధ అంతా? అటువంటప్పుడు వావివరుసలు లేని అరాచకవాదుల్ని దేవుళ్లుగా భావించి పూజించటం నేటి సమాజానికి ప్రమాదకరంకాదా? ఈవిషయం ప్రశాంతమనస్సుతో ఒక్కసారి ఆలోచించండి.

ఏ జంతువునకులేని ఆలోచనాకోశం మానవులమైన మనకు ఉన్నది. అందువల్లనేమనం జంతువులకన్న ఉన్నతులు (గొప్ప వారు) గా ఎంచబడుతున్నాం. ఆ ఉన్న ఆలోచనాకోశాన్ని ఉపయోగించుకోలేనపుడు మనం జంతువులకన్న గొప్పవాళ్ళం కాగలమా ? గజదొంగను గురువుగా సేవించినవాడు గజదొంగ కాజాలడని గ్యారంటీ ఇవ్వగలమా ? కళ్లుమూసుకొని బజార్లో నడిస్తే ప్రమాదానికి గురికాకుండా ఉండగలమా ? పరిశీలించకుండా పదార్థం భుజిస్తే ఆరోగ్యాన్ని పోగొట్టుకోకుండా ఉండగలమా ? అలాగే ప్రస్తుత మానవ సమాజానికి హానికలిగించే

చెడునడతగల రాముణ్ణి పూజించే మనం, మానవులమని చెప్పుకో గలమా ? ఆలోచించండి.

పెద్దపులితో పోల్చబడిన రాముడు పెద్దపులే. కాని పెద్ద మనిషికాడు, కాలేడుకూడా ?

ఇంతవరకూ శ్రీవేంశటేశ సుప్రభాతంలో ఉన్న రాముడికి సంబంధించిన విషయాన్ని వాల్మీకిరామాయణం ఆధారంతో సంగ్రహంగా వివరించటం జరిగింది. ఆ వివరణవల్ల రాముడు సత్ప్రవర్తన కలవాడుకాడని స్పష్టమైంది. అటువంటి రాముణ్ణి తమ ఆర్థికలాభంకొరకు శ్రేష్టునిగా పొగడుతూ, దేవునిగా ఆరాధిస్తూ, అమాయక జనాన్ని మోసగించటం గమనించగల రని ఆశిస్తున్నాను.

**ఆకర్షణ**

ఏ పని చేయటానికైనా ముందు ఆకర్షణ ఉండాలి. ఆకర్షణ లేకుండా ఏ మానవుడూ ఏ పనీ చేయలేడు. అందుకే ప్రతివారు ఏపనికి తగిన ఆకర్షణ ఆ పనికి యేర్పాటు చేస్తారు.

ఆకర్షణ వల్ల మనిషికి ఆశపుడుతుంది. ఆశ కలిగిన మానవుడు అనుభవించడానికి ప్రయత్నం చేస్తాడు.

తామర మొగ్గలవంటి ప్రియురాలి స్తనాల్ని వేంకటేశ్వరుడు ఆశతో చూస్తున్నాడని ఈ క్రింది శ్లోకం తెల్పుతుంది. ఇది పురుషులకు మదన తాపం రేకెత్తించడానికి ఏర్పాటు చేసిన ఆకర్షణ. ఆ విషయాన్నే ఈ క్రింది శ్లోకం వివరిస్తుంది.

శ్లో॥ కందర్ప దర్పహరసుందర దివ్యమూర్తే
కాంతాకుచాంబురుహ కుట్మలలోలదృష్టే ।
కల్యాణ నిర్మల గుణాకర దివ్యకీర్తే
శ్రీ వేంకటాచలపతే తవసుప్రభాతమ్ ॥

(ఇది వేంకటేశ సుప్రభాతం, 23 వ శ్లోకం)

"మన్మథుడి గర్వాన్ని హరించగల అందమైన ఆకారం గలవాడా! ప్రియురాలి తామర మొగ్గల వంటి స్తనాలయందు ఆసక్తితో కూడిన చూపులు గలవాడా! శుభాన్ని కలిగించే మంచి గుణాలకు నిలయమైనవాడా! (మంచి గుణాలు కల వాడా!) గొప్ప కీర్తి గలవాడా వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక!" అని ఈ శ్లోకార్థం.

స్త్రీ పురుషులలో శృంగారరసానికి ప్రధానమైన వారు స్త్రీలు వారు చిరునవ్వులతోను, చేతులు మొదలైనవి త్రిప్పడంతోను, సిగ్గు, భయం, క్రీగంటి చూపులతోను, మర్మగర్భితమైన మాటలతోను, చంద్రబింబం వంటి ముఖంతోను, పద్మాలవంటి నేత్రాలతోను, బంగారాన్ని తిరస్కరించే శరీరకాంతితోను, తుమ్మెద రెక్కల్ని జయించగల నల్లని వెంట్రుకలతోను, ఏనుగు కుంభాన్ని మించిన అందమైన ఉన్నత (లావైన) స్తనాలతోను, లావైన పిరుదులతోను, పురుషుల్ని ఆకర్షిస్తారు. ఆ గుణాలు స్త్రీలకు జన్మతో వచ్చాయని భర్తృహరి సుభాషితం, శృంగార శతకం, 2-5, శ్లోకాలు తెలుపుతున్నాయి.

నాభీమూలాన్నీ (బొడ్డును), స్తనాలు, ఉదరం మొదలైన మనస్సును ఆకర్షించే అవయవాల్నీ కనబరచడం, సాభి

ప్రాయంగా మాటిమాటికి చూడటం, చీరముడి జార్చటం. జుట్టు ముడి ఊడదీయడం, మరలా ముడివేసికొనడం, మొదలైన ఆకర్షణ అవయవాలు కనపరుస్తూ స్త్రీలు పురుషులకు కామ వికారాల్ని వృద్ధి చేస్తారని "రసిక సర్వస్వం" వివరిస్తుంది. అందువల్లనే

"నారీస్తన భర నాభీ దేశమ్

దృష్ట్వా మాగా మోహావేశమ్॥" అన్నాడు శంకరాచార్యుడు

స్త్రీల బరువైన స్తనాల అందాన్ని, ముడతలతో గంభీరంగా ఉండే నాభీ ప్రదేశాన్ని చూచి మోహావేశంలో పడవద్దని గొడవ చేశాడు.

ప్రియురాలి తామర మొగ్గల వంటి స్తనాల్ని ఆసక్తితో చూస్తూ గుటకలు మింగుతున్న వేంకటేశ్వరుణ్ణి మేలుకొలుపుతున్నాడు భక్తుడు. (ఇక్కడగాని, మరెక్కడగాని వేంటేశ్వరుడు నిద్రపోతున్న దాఖలాలు కనిపించవు.)

ఇక కందర్ప అనే పదానికి అర్థం తెలుసుకొందాం.

కందర్ప అనే పదానికి ఇంద్రియాలకు మత్తెక్కించేవాడు - మన్మథుడు, అని అర్థం. దర్పమంటే సౌందర్యసారం. ఆ సౌందర్య సారాన్ని కూడా మించగల సౌందర్యం కలవాడు వేంకటేశ్వరుడని ఈ పదం తెలుపుతుంది.

ఒకటి చేయడానికి, ఒకటి చేయకుండా ఉండడానికి, చేసినదాన్ని మరొక విధంగా మార్చడానికి సమర్థులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల్ని ఏ మన్మథుడు, మృగాక్షులైన (లేడి కన్నుల వంటి విశాలమైన కన్నులు గల) కాంతలకు బానిసల్ని

ధర్మాదాయశాఖవారు ప్రచారం చేయడంలోగల పరమార్థాన్ని, వారి కుటిల స్వార్థాన్ని, వారి కపట ప్రవర్తనను కూడా మేధావులు నిశితంగా గమనించాలి.

తామర మొగ్గలవంటి ప్రియురాలి స్తనాల్ని నగ్నంగా చూడగలిగిన ప్రియుడు, వాటి అందానికి ఆకర్షిడై తన మనస్సును, తన చూపును వాటిపైనే కేంద్రీకరింపచేసిన యువకుడు ఆలింగనం చేసికోటానికి - తన రెండు బాహువుల మధ్య తన ప్రియురాలిని గట్టిగ ఇరికించుకోడానికి ఆలస్యం చేయగలడా ? అన్న సందేహానికి - ఆలస్యం చేయడం అసాధ్యం - అంటుంది ఈ శ్లోకం-

**శ్లో॥ శ్రీమన్నభీష్ట వరదాఖిల లోకబంధో**
**శ్రీ శ్రీనివాస జగదేక దయైకసింధో**
**శ్రీ దేవతాగృహభుజాంతర దివ్యమూర్తే**
**శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥**

**(ఇది శ్రీ వేంకటేశ సుప్రభాతం - 13 వ శ్లోకం)**

"లక్ష్మీదేవితో కూడినవాడా! కోరినవరాలు ఇచ్చేవాడా (లక్ష్మీదేవితో కూడినవాడు ఏ రకమైన వరాలిస్తాడోమరి? సమస్త లోకాలకూ బంధువైనవాడా! పూజ్యురాలైన లక్ష్మీదేవికి నివాసమైనవాడా! ప్రపంచాని కంతటికీ ఒక్కడివే విశాలమైన దయ గలవాడవు అయినవాడా! లక్ష్మీదేవి రెండు బాహువుల మధ్య గట్టిగా ఇరికి ఉన్నవాడా! మనస్సును హరించే

అందమైన ఆకారం గలవాడా! వేంకటేశ్వరుడా! నీకు సుప్రభాతమగుగాక! అని శ్లోకార్థం.

**ఆలింగనం**

ఇది యువతీయువకులు లేక ప్రేయసీ ప్రియులు ఒకరి నొకరు శరీర సౌందర్యాదులతో ఆకర్షించుకొన్న తర్వాత చేయ వలసిన క్రియ - ఆలింగనం.

లక్ష్మీదేవి రెండు బాహువుల మధ్య వేంకటేశ్వరుని గట్టిగా ఇరికించుకున్నట్లుగా ఈ శ్లోకం వివరిస్తుంది. దీనినే గాఢా లింగనం అంటారు. ఇది సంభోగానికి మొదటిమెట్టు. "ఆలింగనం ప్రథమం కుర్యాత్....." అనేది దీని ప్రమాణం.

ప్రేమ, ఉద్రేకాలతో శరీరాన్ని మరచి, ఒకరినొకరు పెన వేసుకొని పాలూనీళ్ళవలె ఐక్యం కావాలన్నంత ఉత్తేజంతో సంభోగ సమయంలో, స్ఖలన సమయంలో ఈ గాఢాలింగనం చేసుకుంటారని, దీనిని 'క్షీరజల ఆలింగనం' అంటారనీ వాత్స్యాయన కామసూత్రం 123వ పేజీ తెలుపుతుంది.

లక్ష్మీదేవికి గల పర్యాయపదాల్లో 'లోకమాత' అనేది ఒకటి. లోకానికి తల్లి అని ఆ పదానికి అర్థం. లోకమాతను పొందేవాడు లోకానికి తండ్రి అవుతాడు. అందుకే శైవులు మా పార్వతీ పరమేశ్వరులే ఈ లోకానికి ఆదిదంపతులు "జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ" అంటే, వైష్ణవులు మా ఆది లక్ష్మీనారాయణులే లోకానికి తల్లిదండ్రులు లన్నారు. బ్రహ్మ

సరస్వతులే ఈ లోకానికి అసలైన సిసలైన తల్లిదండ్రులని బ్రాహ్మలన్నారు. . అందుకే భక్తుడు కన్న తల్లిదండ్రులు ఏ అవస్థలుపడుతున్నా,బజార్లవెంట అడుక్కుతింటున్నా పట్టించుకోవడం మాని, తానునమ్మిన దేవుళ్ళనే "త్వమేవ మాతాచ,పితా త్వమేవ" నీవే తల్లివి తండ్రివి అంటూ పూజిస్తాడు. రక్తమాంసాలు గల మానవుల్ని మరచి రాళ్ళకుపడి మొక్కుతాడు.

తల్లికి శుభాన్ని పలికినప్పుడు తండ్రికి సుప్రభాతాన్ని చెప్పడం మర్యాద అనుకున్నాడు. ఆ మర్యాదకు అనుగుణంగానే ఈ శ్లోకంలో "రాత్రి మాతల్లి విశాలమైన రొమ్ముపైన రెండు బాహువులతో గట్టిగానొక్కి ఆనందించిన తండ్రీ! స్వామీ! వేంకటేశ్వరుడా! నీకు సుప్రభాతం అవుగాక! శుభం కలుగుగాక!' అంటున్నాడు భక్తుడు. భక్తిఅంటే ఇదేనా?

తనయుడు తండ్రిపైనున్న గౌరవభావంతోగాని, భక్తుడు భగవంతుడిపై నున్న భక్తిభావంతోగాని ఈ రకమైన శుభాన్ని పలకడం సమంజసమని ఈ సుప్రభాతాన్ని పవిత్రంగా భావిస్తున్న భక్తులెవరైనా అంగీకరించగలరా? ఆలోచించండి.

## చుంబనం (ముద్దు)

నారీమణులకు కామోద్రేకాన్ని కలిగించే ప్రధాన ప్రక్రియల్లో చుంబనం రెండవది.

సంభోగానికి ముందు అనేకసార్లు ముద్దుపెట్టుకోవటం వల్ల స్త్రీలకు, కామోద్రేకం అధికమౌతుందని కామశాస్త్రం అంటుంది (పేజి 128)

ఆ చుంబన విధానాన్ని ప్రేమలేఖతోపోల్చాడు తాళ్ళపాక అన్నమాచార్యులవారు. తాను శ్రీ వేంకటేశ్వరుడిమీద వ్రాసిన శృంగార కీర్తనలలో ! అదే ఈ క్రింది శృంగార కీర్తన.

ఏమొకో చిగురు టదరమున యెడనెడఁగస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రికకాదుకదా॥

కస్తూరీ తిలకం ధరించి వున్న ప్రియుడి మొఖాన్ని ఆ నాయిక తనివిదీరా అనేకసార్లు ముద్దు పెట్టుకోవటంవల్ల, ఎర్రటిపెదవిమీద నల్ల గుర్తులు ఏర్పడ్డాయట. ఆ నల్లగుర్తులే ప్రేయసి ప్రియుడికి వ్రాసిన ప్రేమలేఖ అట !

(భామిని అంటే క్రీడాసమయంలో ప్రణయకోపాన్ని ప్రదర్శించే స్త్రీ.)

(విభుడు అంటే అంతటా వ్యాపించి వుండేవాడు. స్వామి లేక అధికారి.)

నల్లటి శరీరం రంగు గల వేంకటేశ్వరుడి ముఖంనిండా కస్తూరి తిలకం పూయబడి వున్నదట, ఆ ముఖాన్ని ప్రేయసి అనేక పర్యాయాలు తృప్తిదీరునట్టు ముద్దుపెట్టుకోవటం వల్ల ముఖాన పూసివున్న తిలకం పెదాలకు అంటుకొని మచ్చలు ఏర్పడ్డాయిట. ఆ మచ్చలు ఎర్రటి కాగితంమీద నల్లసిరాతో వ్రాసిన అక్షరాల మాదిరిగా ఉన్నాయని ఉత్ప్రేక్షించాడు అన్నమయ్య.

"ఆలింగనం ప్రథమం కుర్యాత్
ద్వితీయం చుంబనం తథా॥

అనేది ప్రమాణం. ఆలింగనం తర్వాత ముద్దు పెట్టుకోవాలని ఆశ్లోకానికి అర్థం.

ప్రియుడే ప్రేయసి ముఖాన్ని ముద్దుపెట్టుకోటం సాధారణంగా జరుగుతున్న విషయం. ఈ కీర్తనలో ప్రేయసే ప్రియుడి ముఖాన్ని ముద్దుపెట్టుకోవడం ప్రత్యేకత.

సుప్రభాత శ్లోకాల్లో లేని చుంబనాన్ని అన్నమయ్య పూరించాడు. విశేషమే! అందుకే ఆ విద్యలో ఆరితేరిన వీరుడు కనుకనే అన్నారేమో అన్నమయ్యను అన్నమాచార్యుడని.

## గిచ్చటం (నఖక్షతం)

చేతిగోళ్ళతో మెల్లగ గిచ్చటం, చక్కలిగింతలు పెట్టటం, రక్కటం, గీరటం చేయటంవల్ల యువతులకు సంభోగాభిలాష అధికమౌతుందనీ,- ఈ నఖక్షతాలు చంకలు, స్తనాలు, తొడలు, పిరుదులు మొదలైన ప్రదేశాల్లో చేయాలని కామశాస్త్రనియమం (పేజి 142)

కంఠానికి ప్రక్కభాగాలలోను, స్తనాలకు వెనుక భాగాలందూ, అర్థచంద్రాకారంలో చేయబడే నఖక్షతాలు 'అర్థచంద్రాకార నఖక్షతాలు, అనబడతా, యని వాత్స్యాయన కామ సూత్రాలు వివరిస్తున్నాయి. (పేజి 144)

ఆ అర్థచంద్రాకార నఖక్షతాలనే అన్నమయ్య తన శృంగార కీర్తనలో ఏ రకంగా వర్ణించాడో గమనించండి.

పదతికి చనుగవ మెరుగులు పై పైఁ బయ్యెద వెలుపల
కడు మించిన విధమేమో కనుగొనరే చెలులు !
ఉడుగని వేడుకతో బ్రియుడొత్తిన నఖ శశి రేఖలు
వెడలగ వేసవి కాలపు వెన్నెల కాదు గదా ? ॥ఏమొ॥

పైట కొంగు లోపల వున్న చన్నుల జంట క్రొత్త కాంతి (నూత్న యౌవనపు శోభ) బయటుకు పరుగులు తీస్తుందట. అందుకు కారణం ఆ చన్నుల జంటమీద ప్రియుడు గట్టిగా గిచ్చటంవల్ల అర్ధ చంద్రాకారపు గాట్లు ఏర్పడ్డాయట !

చంద్రుడు ఉదయించినపుడు వెన్నెల రావటం సహజమే. అలాగే అర్ధ చంద్రుడివంటి గోళ్ళ కాట్లుగల చన్నుల జంట వల్కలాన్ని చీల్చుకొని బయటుకు పరుగులు తీయడంవల్ల వాటి నూత్న యౌవ్వనపు కాంతి వెల్లి విరుస్తుందని అన్న మయ్య కీర్తనలోని భావం.

"తృతీయం నఖస్పర్శంచ_" అనే కామశాస్త్ర నియమం ప్రకారం నఖక్షతం చేయించిన కీర్తనయిది.

ఇది కూడా సుప్రభాతంలో లేని లోపాల్ని పూరించింది.

ఇప్పుడు వివరించనున్న కీర్తనలో ముద్దియ చెక్కులకు చెమట పట్టిందట ! ఆ చెమట ఎందువల్ల పట్టిందో తెలిసి కోండి భక్తులు.

## సురతపు చెమట

సురతం అంటే సంభోగం, అది చేయటంవల్ల చెమట పట్టిందట. ఆ చెమటను ఈ క్రింది కీర్తనలో వర్ణిస్తున్నాడు.

ముద్దియ చెక్కుల కెలకుల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దిక లాగు లివేమో వూహింపరే చెలులు ।
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపుఁ జెమటల అందము కాదుగదా ? ॥ఏమొ॥

ప్రేయసి చెంపల మీద చెమట బొట్లు ముత్యాల జల్లుగా (చిన్న ప్రవాహంగా) ఉన్నాయటు! ఏమిటయ్యా? ఆ ప్రవాహం అంటే! వేంకటేశ్వరుడు సంభోగం చేయటం వల్ల ఆ కామిని పద్మం లాంటి అందమైన ముఖానికి పట్టిన చెమట అటు. ఆ సురతపు చెమట ఆ కామిని ముఖానికి ఎంతో అందాన్ని చేకూర్చిందటు. (12 సం-82 కీర్తన)

సంభోగ సుఖంలో ఆ యింతి అందాలు ఈ క్రింది కీర్తనలో వర్ణిస్తున్నాడు.

చెప్పరా దీ యింతి సిరులు - దీని -
వొప్పులన్నియుఁ జూడ వొరపులో కాని ॥పల్లవి॥

ఈ చిన్నదాని సొగసులనే సంపదలు వర్ణించడానికి వీలుకాదు; దాని అందాలన్నీ సంభోగంలో చూడవలసిందేనటు! సరే చూడండి ఈ క్రింది కీర్తనను-

ముదిత జఘనము మీది మొలనూలి గంటలవి
కదలు రవమెట్లుండెఁ గంటిరే చెలులు
మదనుఁ డుండెడి హేమమందిరము దిరిగిరా
గదిసి మ్రోపెడి పారి ఘంటలో కాని ॥చె॥

ముదిత = సంతోషించుస్త్రీ, జఘనము = మొల, రవము = మ్రోత. మదనుడు = మన్మథుడు (లింగం) హేమమందిరము = బంగారు ఇల్లు(యోని) గదిసి = ఒకదానికొకటి కొట్టుకుని.

ఈ సుందరి మొలచుట్టూగల మొలత్రాడులో వున్న చిరుగంటలు ఒకదాని కొకటి కొట్టుకు మ్రోగుతున్నాయి. వాటి మ్రోతకుగల కారణాన్ని చెప్పగలరా? వాటి మ్రోత ఎలా వున్నదో చూచారా చెలులార ?

మదన మందిరము(యోని)ను ప్రవేశించి వేంకటేశ్వరుడు సంభోగం చేస్తున్న వేగంలో ఆ సుందరి మొలచుట్టూ ఉన్న చిరుగంటలు ఒకదాని కొకటి ఒరసికొంటు మ్రోగుతున్నాయి. అని ఆకీర్తన తాత్పర్యం.

**నెలత కంఠమునందు నీలమణి హారములు**
**అలరు నెట్లుండు కొనియాడరే చెలులు**
**లలితాంగి ప్రాణవల్లభుడు వేంకట విభుడు**
**నెలకొన్న కౌఁగిటనె నిలిచెనో కాని** ॥చె॥

ప్రేయసి కంఠమునందు నల్లపూసల హారాలు ఎలా వున్నాయో చెలులారా చెప్పగలరా. ప్రేయసి తన ప్రాణ వల్లభుడైన వేంకటేశ్వరుణ్ణి కౌగిలించుకొన్నది. అతడే ఆమె కంఠంలో వున్న నల్లపూసలహారంలా వున్నాడు. (నల్లపూసల దండలతో తన కౌగిటిలో వున్న నల్లని రంగుగల వేంకటేశ్వరుడు పోల్చబడ్డాడు.)

ఆ రకంగా కౌగిలించుకొన్నవాడూ, తన ప్రియురాల్ని తన రెండు బాహువులమధ్య గట్టిగ ఇరికించుకున్నవాడూ అంతటితో ఆగలేదు.

మానసీఁడు వుంటినోపి మరఁది వీఁడే
మానముపైఁ జేయి చాఁచీ మందవారి మరది   పురుషా

ఆతడు నిజంగా ఉంపుడుగాడే లే. మానంలో వ్రేతటా వుండు నందలి బాధను మానిపోనివ్వడు. అక్కడ వుండేరు పడిందంటే అది సామాన్య యోగంకాదు. మహా శివ రాత్రి జాగరణై వుండాలి. ఈ గొల్లభామల రంకు మగడు (కనీసం గాలి కూడా దూరే అవకాశం లేకుండా) యోనిని చేతితో మూస్తున్నాడు. యోనిని మూసినవాడు కలహానికి తలపడకుండ ఆగటంఅసాధ్యం. కనుక, కలహానికి తలపడతాడు. ఆ కలహమే కామ కలహం. దానినిగురించి వాత్స్యాయనుడు ఇలా అంటాడు:

## కామ కలహం

"కామం కలహం వంటిది, ఆ కలహంలో ఒకరు గెలవడము, ఒకరు ఓడటము సహజం, అందులో ఆడమనిషి గెలిస్తే కథ రక్తికడుతుంది"-ఇదీ వాత్స్యాయనుని అభిప్రాయం.

ఈ కలహంలో ఎవరు గెలుస్తారు- ఎవరు ఓడుతారు అనే విషయం ఒక నిముషం అలావుంచి, అసలు ఈ కామ కలహం ఎంతరంజుగా జరిగిందో ముందుగా ఈ శ్లోకాన్ని పరిశీలించండి.

శ్లో॥ కమలా కుచ చూచుక కుంకుమతో
నియతారుణి తాతుల నీల తనో
కమలాయత లోచన లోకపతే
విజయీ భవ వేంకట శైలపతే॥ (సుప్రభాత స్తోత్రం 1వ శ్లోకం)

...మ్మదేవి స్తనాల మొనల యందున్న కుంకుమ పూ
వ్వు అంతటా ఎర్రగా చేయబడ్డ సాటిలేని నల్లని శరీరం
మ్రోతాడా (ఓ కృష్ణుడా)! తామర రేకుల వంటి విశాలమైన
కన్నులు కలవాడా! జగన్నాయకుడా! ఓ వేంకటాచలపతీ!
జయించే స్వభావం కలవాడవు కమ్ము." అని భక్తుడు
కోరుతున్నాడు.

పోలిక చెప్పడానికి అలవికానంతటి నల్లని శరీరం రంగు గల శ్రీ కృష్ణుడు లక్ష్మీదేవి స్తనాల మొనల యందున్న కుంకుమ పూ రంగు పులుముకోవడం వల్ల ఎర్రని శరీరం గలవాడయాడని ఈ శ్లోకం వివరిస్తుంది.

యౌవనపు ఉద్రేకంలో ఉన్న స్త్రీల స్తనాలు నిప్పు కణికలవలె వేడిగా ఉంటాయని, ఆ స్తనాలకు కస్తూరి, కర్పూర మిశ్రితమైన మంచి గంధం, కుంకుమపువ్వు అలదుట వల్ల కామతాపము కొంతవరకు ఉపశమిస్తుందని, బాహ్యాపురుషాయిత రతిలో పూర్తిగా ఉపశమిస్తుందని కామశాస్త్ర పరిభాష.

"పురుషాయిత రతిలో నేత్రాలు మూయడం, సిగుపడటం, అతిరతికోరకు పురుషుడిమీదపడి ప్రాకులాడటం, స్త్రీ తన కుచకుంభాల్ని (కుండలంతలావుగల స్తనాల్ని) పురుషుడి వక్షస్థలంపైన వేసి నొక్కి రుద్దడం బాహ్యాపురుషాయిత లక్షణం; మామూలు రతిలో పురుషుడు స్త్రీ మీద ఏరకమైన చేష్టలు చేస్తాడో అదే విధంగా స్త్రీకూడా పురుషునిమీద కసి తీర్చుకున్నట్లుగా పురుషుడు చేసిన చేష్టలన్నీ స్త్రీకూడా చేయుటాన్నే బాహ్యాపురుషాయితం అంటా"రని వాత్స్యాయన కామసూత్రాలు (పేజి 98) తెలుపుతున్నాయి.

ఆ సిద్ధాంతానికి అనుగుణంగానే శ్రీకృష్ణుడిపైన పురుషాయితం చేస్తున్న లక్ష్మి, తనస్తనాల్ని శ్రీకృష్ణుడి శరీరమంతటా అదిమి రుద్దటంవల్లనే, పోలిక చెప్పడానికి వీలు లేనంతటి కారునలుపురంగు గల శ్రీకృష్ణుడి శరీరం, ఒకచోట ఎక్కువ,మరొకచోట తక్కువ అనే తేడాలేకుండా శరీరం యావత్తూ ఎర్రగా చేయబడ్డదని ఈ శ్లోకం తెలుపుతుంది.

## నియత

ఈ శ్లోకంలో నియత పదం ఉపయోగించటం జరిగింది. నియమంలోనుంచి నియత వస్తుంది. శాస్త్రీయ సురతంలో స్త్రీ పురుషులు ఏ యే శరీరభాగాల్లో మంచిగంధం రాసుకోవాలో, ఏ యే అవయవం, ఏ యే అవయవాన్ని తాకాలో నియతపదం తెలుపుతుంది. శాస్త్రీయ సురత విధానాన్ని గురించి తెలిపిన ఈ శ్లోకానికి సరితూగే పద్ధతుల్ని జయదేవుడు గీతగోవింద కావ్యంలో అష్టపదుల రూపంలో స్పష్టంగా వివరించాడు. ఉదాహరణకు :

## అష్టపది

శ్లో॥ పద్మాపయోధర తటీపరిరంభలగ్న
కాశ్మీర ముద్రిత మురో మధుసూదనస్య,
వ్యక్తానురాగ మివ ఖేల దనఙ్గఖేద
స్వేదామ్బుపూర మనుపూరయతు ప్రియంవః.

తా॥ "లక్ష్మీదేవి స్తనాలనే కొండల్ని శ్రీకృష్ణుడు కౌగలించుకోవడం వల్ల అంటుకున్న కుంకుమ పూర్ణంగు హృద

యంలో దాగిన అనురాగం బయటకు కనిపిస్తుందేమో అన్నట్లు భావం కలుగుతుండగా, మన్మథక్రీడవల్ల (విపరీతసురతంవల్ల) కలిగిన అలసటచేత చెమటబిందువులు నాట్యంచేస్తుండగా ప్రకాశించే శ్రీకృష్ణుడి వక్షస్థలం మీ కోరికలు, మా కోరికలు తీర్చుగాక !”

ఈ అష్టపది రచించిన కవి కోరిక ఎట్లాఉన్నా ? ఈబూతుభక్తి గీతాల్ని ప్రచారం చేస్తున్న భక్తుల కోరికలు ఎటువంటివో, ఆ కోరికలెలా తీరతాయో ఆలోచించవలసిన విషయమే.

ప్రేయసీ ప్రియుల ముద్దులాట (సంభోగం) ఒక గుద్దులాటలాంటిదని వాత్స్యాయనుడు చెప్పాడు. ఈ ఆటలో ఒకరు గెలవడమూ, ఒకరు ఓడటమూ సహజం. అయితే ప్రేయసి అబల కనుక ఆమె గెలిస్తే ఈ ఆట రాణిస్తుందని, అంటే చుంబనానికి చుంబనం, ఆలింగనానికి ఆలింగనం, దంతక్షతానికి దంతక్షతం, పీడనకు పీడన, తాడనకు తాడన ఉండి, ప్రేయసిది పైచేయి అయితేనే రతికేళి రక్తి కడుతుందని వాత్స్యాయనుని అభిమతం.

## దెబ్బకు దెబ్బ

ఈ అభిమతానికి అనుగుణమైనదే దెబ్బకు దెబ్బ తీసిన ఈ క్రింది శ్లోకం:

శ్లో॥ దోర్భ్యాం సంయమితః పయోధర భరేణా పీడితః పాణిజై
రావిద్ధో దశనైః క్షతాధర పుటః శ్రోణీతటే నాహతః
హస్తేనాన మితః కచేధర సుధాస్యందేన సమ్మోహితః
కాంతః కామపి తృప్తి మాపదమహో కామస్యవామాగతిః

(గీతగోవిందం - 12 సర్గ, 23 అష్టపది)

తా॥ "ఆసమయమందు శ్రీకృష్ణుడు రాధ బాహువులతో కట్టివేయబడ్డాడు. స్తనభారం పైనవేసి పీడించబడ్డాడు. పండ్లతో క్రింపి పెదవినంతా కొరకబడ్డాడు. పిరుదులను దరులకు నెట్టి కొట్టబడ్డాడు. జుట్టుపట్టుకుని వంగదీయబడ్డాడు. అధరామృత మనే కల్లుపోసి మోహింప చేయబడ్డాడు. ఈ రకంగా చేయ బడి నప్పటికి అతడు చెప్పనలవికాని గొప్ప ఆనందాన్ని పొం దాడు. ఔరా ! ఏమిది ? మన్మధుడి నడకంతా వక్రమేగదా !"

అని కవి ఆశ్చర్య చకితుడౌతున్నాడు. ఇక భక్తులేమౌతా రోమరి? అదే సర్గలోని ఈ క్రిందిశ్లోకాన్ని కూడా పరిశీలించండి:

శ్లో॥ వామాంకేరతికేళి సంకులరణారంభే తయా సాహస,
ప్రాయంకాంత జయాయ కించి దుపరిప్రారంభియత్సంభ్రమాత్,
నిష్పందా జఘనస్థలీ శిధిలితా దోర్వల్లి రుత్కంపితం
వక్షోమీలిత మక్షి పౌరుషరసః స్త్రీనాం కుతస్సిద్ధ్యతి ?

తా॥ "రాధ శ్రీ కృష్ణుడి కుడితొడమీద కూర్చుని తటాలున రతికేళి అనే మహాయుద్ధంలో శ్రీ కృష్ణుణి జయించా లనే గొప్ప సాహసంతో లేచి, పురుషాయితం ఆరంభించింది (ఉపరి సురతం); కాని, అప్పుడు రాధ జఘన ప్రదేశం నిశ్చల మైంది. బాహులతలు కదలకుండా పోయాయి. రొమ్ము దడ

దడా కొట్టుకోవడం మొదలు పెట్టింది. కన్నులు మూత పడ్డాయి. అవును, స్త్రీలకు పౌరుషమెక్కడనుండి వస్తుంది ? (రతి అవసాన దశను ఈ అష్టపది వివరిస్తుంది అంటాడు కవి. అవసానదశలో పురుషుడికి మాత్రం పౌరుషముంటుందా ? )

పై శ్లోకంలో ఉన్న భావాన్ని జయదేవుడు ఈ అష్టపది ద్వారా విపులీకరించాడు. లక్ష్మీకృష్ణులు ఒకరినిమించి ఒకరు సురత సంగ్రామంలో జయించాలనే కోరిక గలవారు కనుక భక్తుడు తనస్వామి అయిన వేంకటేశ్వరుణ్ణి సంబోధిస్తూ "స్వామీ ! నీకే జయం కలగాలి, నీవే జయశీలుడవు కావాలి" అంటున్నాడు!

## మదనయుద్ధం

ఇదే సందర్భంలో శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులవారు వర్ణించిన శృంగార కీర్తనలోని మదనయుద్ధంగా వర్ణించిన తీరునుకూడ పరిశీలించండి. అది శృంగారమో, పచ్చి బూతు బండారమో అర్థమౌతుంది.

**తురుము నీవియు జార, తొయ్యలి వెరగంద,**
**సిరులు పరవశము సేసితిగా నీవు** ॥పల్లవి॥

జుట్టుముడి ఊడిపోయింది. చీరముడి జారిపోయింది. యువతిభయపడి తనసిరులు పరవశం చేసింది. శరీరసొగసుల్ని తన ప్రియుడికి అప్పగించిందన్నమాట! శరీర సిరుల్ని స్వామి ఏ విధంగా ఆరగిస్తున్నాడో గమనించండి భక్తులు :

కొమ్మమోవినీకుఁ బిల్లగోవిగాఁగ విడుకొని
కుమ్మరించుఁ గుత్తుకలోఁ గులుకుచును
తమ్ములపు రసము చిత్తడిగాఁగురియుచు
చిమ్మరేఁగ రాగము నించితివిగా నీవు ॥తూరు॥

"శ్రీ వేంకటేశ్వరుడు తన ప్రేయసి పెదవిని పట్టరాని మోహంతో నోటితో చుట్టపెట్టాడు. పిల్లనగ్రోవిగాచేసి, చీకటం మొదలుపెట్టాడు. (తన తల్లి స్తనాల్ని ఒత్తిపట్టి చిన్నతనంలో చీకినట్లుగ ఇక్కడ తన ప్రేయసిపెదవినిమెలేసిచీకుతున్నాడట!) ఉబ్బిపోయి లొట్టలువేసికొంటూ తన నోట్లోవున్న తాంబూల రసాన్ని తనప్రేయసి గొంతులో గుమ్మరించాడు. తుంపురులు చిందుతుండగా అనురాగ రసాన్నే పోశాడా? అన్నట్లుగ!"

పడఁతిగుబ్బలునీకుఁ బాంచజన్యములుగా
కడివోని మొనలోలిఁ గదియ నొత్తి
తడయక మదన యుద్ధము గెలిచితి నంటా
వాడలి చెమటలార నూదితిగా నీవు ॥తురుము॥

"ప్రేయసి స్తనాలు పాంచజన్యం అనేపేరుగల శంఖం మాదిరిగాఉన్నాయి (కృష్ణుడు ఊదేశంఖానికి పాంచజన్యం అని పేరు). శంఖాన్ని గట్టిగా పట్టుకొని బుగ్గల ప్రక్కలనుంచి గాలి పోకుండ నొక్కిపట్టి, రెండవచేతితో శంఖంచివర్ని ఒత్తిపట్టిన విధంగా స్తనాల్ని ఒత్తిపట్టి,ఆ స్తనాల మొనల్ని అదిమిపట్టాడు.

"ఓ వేంకటేశ్వరుడా! బలసి లావుగావున్న ప్రేయసి స్తనాలు సంపర్కంకోరిన నీకు రెండు పాంచజన్య శంఖాల

మాదిరిగా వున్నాయి. పెద్ద ముద్దలవంటి చనుమొనల్ని నెమ్మదిగ లోపలికి క్రుంగునట్లుగ అదిమి పట్టావు. (యోని ద్రవించిన వెంటనే) ఆలస్యం చేయకుండా రతి అనే యుద్ధంచేసి జయించాను అనే ఉత్సాహంతో శరీరం చెమటలతో నిండినట్లుగ సంభోగించావు."

స్తనాలు మర్దించటంవల్ల యోని ద్రవిస్తుందనీ, యోని ద్రవించిన తర్వాతనే సంభోగంచేయాలని కామశాస్త్రనీమం. ఆనియమాన్నే అన్నమయ్య ఈ కీర్తనలో ప్రదర్శించాడు.

ఓ వేంకటేశ్వరుడా! శంఖం వూదేవాడు ఒక చేత్తోశంఖం ఒత్తిపట్టి, రెండవచేత్తో గాలిపోకుండా బుగ్గల్ని బిగపట్టి తన శక్తికొలది శంఖం ఊదుతాడు. ఆవిధంగానే నీవు బాగాబలసి లావుగాఉన్న ప్రేయసి చనుమొనల్ని అరచేతులతో ఒత్తిపట్టి ద్రవించిన ఆమెతో "ఆలస్యం చేయకనే జయించాను." అనే ఇనుమడించిన ఉత్సాహంతో శరీరం ముచ్చెమటలు పోస్తుండగ క్రీడించావు.

వెలఁది వీఁపది నీకు వీణె వాళవుగా
ములువాఁడి కొనగోళ్ళమోఁపిమోఁపి
కలసి కౌగిఁటను వేంకటగిరి విభుడ నీ___
మెలుపుఁగళల తంత్రిమీఁటితిగా నీవు ।తురు।

(12 సం॥ - 116 కీర్తన)

వీణవాయించటంలో ఆరితేరినవాడు. ఒక చేత్తోవీణను తొడమీద ఎత్తిపట్టి, రెండోచేత్తో బొద్దుకు ఆనుకునేటట్లుగ చేసి గోళ్ళకు తగిలించుకొన్న పదునైన లోహపుగోళ్ళతో మీటుతు

పారవశ్యాన్ని చెందుతాడు. అలాగే నీవు ప్రేయసిని (వెలది = డబ్బుకు శరీరాన్ని అమ్ముకునేది, వేశ్య) పదునైన గోళ్ళకొనలు ఆనుకునేటట్లుగ వీపుక్రింద బిగపట్టి రొమ్ములు రొమ్మునకు ఆనుకొనేటట్లుగ అదిమిపట్టి మదనశాస్త్ర రీతులతో (అరువది నాలుగు) కళలతో క్రీడించావు.

ఇంతవరకు వివరించిన ఈ సుప్రభాత శ్లోకాల వల్ల, అన్నమయ్య బూతు శృంగార కీర్తనల వల్ల భక్తి అంటే బహిరంగ సంగమాలు తప్ప మరొకటి కాదని, ఆ సంగమ కార్యాన్నే దైవకార్యంగా భావించారనీ, దానినే సృష్టి కార్యంగా నమ్మారనీ స్పష్టపడుతుంది. సృష్టి అంటే ఏమిటో అది ఏ విధంగా దైవకార్యం అయిందో, దాని పూర్వాపరా లేమిటో కూడా తెలుసుకుందాం.

## సృష్టి కార్యమే ఆరాధన

సృష్టి అంటే పుట్టించడం. అందుకు కావలసినవి రెండు. 1. స్త్రీ, 2. పురుషుడు. స్త్రీ భాగం అంగమైతే పురుషభాగం లింగమన్నారు. స్త్రీ భాగమైన అంగాన్ని (యోనిని) శక్తిగాను, పురుషభాగమైన లింగాన్ని శివుడుగాను వ్యవహరించారు. ఈ శివశక్తుల సంగమం వల్లనే సంతానం కలుగుతుందని మన పూర్వులు నమ్మారు. సంతానానికి కారణమైన సంగమ కార్యాన్నే దైవకార్యంగా భావించారు. ఈ దైవకార్యం ఎడతెరపి లేకుండా నిరంతరం సాగించడం వల్ల దేవుడు బలహీనుడైపోతాడనే భావం వారికి కలిగింది.

అలసిపోయిన దేవుడికి మేత పెట్టి బలం కలిగించాలనీ, అలా చేయడానికి పడిన పాటుంతా అర్చన అంటారనీ, అదే పూజ, అదే ఆరాధన, అదే పవిత్రమైన కార్యం, దేవునియందు భక్తి అంతా అదే! అని తాపీ ధర్మారావుగారు "దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు ?" అన్నవారి గ్రంథంలో వివరించారు.

—"సకల సృష్టికీ మూలమైనది యోని-లింగ సంఘర్షణే. ఈ భావం పూర్వీకుల మెదళ్ళలో బాగా నాటుకుపోయింది, దాని పర్యవసానమే దేశ విదేశాల్లో యోనిలింగ పూజలు. ఈ పూజలు చేస్తే తమకు,తమతోపాటు దేవునకు కూడా బలం చేకూరుతుందని వారి నమ్మకం.

"అంతేకాదు,స్త్రీ పురుష నగ్న దేవతా స్వరూపాల ముందు దేవాలయాల్లోనే అనేక జంటలు బహిరంగ కామక్రీడలు జరపడం చూస్తున్న ప్రజలు రతికార్యం చేస్తున్న వారికీ, భగవంతునకూ బలం చేకూరాలని ప్రార్థించడం ఆనాటి రివాజు." అని నస్రూన్‌గారు వ్రాసిన "కామ కళా కేంద్రాలు" అనే పుస్తకం తెలుపుతుంది.

ఆ రివాజు ప్రకారమే లక్ష్మీకృష్ణుల సంభోగ రణరంగాన్ని ప్రత్యక్షంగా చూస్తున్న భక్తుడు. తన స్వామి అయిన వేంకటేశ్వరుణ్ణి సంభోధిస్తూ "స్వామీ! నీకు జయం కలగాలి. నీవే జయించాలి." అనడం జరిగింది.

ఇంతటి పచ్చిబూతుకు, అవినీతి చేష్టలకు, విశృంఖల లైంగిక స్వేచ్ఛకు నిలయమైన ఇటువంటి బూతు గీతాల్ని, రోత

గీతాల్ని పని గట్టుకుని ప్రతి శనివారం ఆకాశవాణి వారు ప్రసారం చేయడం, తెల్లవారక ముందే, ప్రజలు నిద్రనుండి కళ్లు తెరవక ముందే దేవాలయాల్లో ఉన్న మైకులద్వారా ప్రచారం చేయడం, ఈ దేశాన్ని ఆటవిక అనాగరిక దశకు తీసుకుపోవడానికి కాదా? దేవాలయాల్ని తిరిగి వ్యభిచార కొంపలుగా మార్చడానికి కాదా? భక్తుల్ని బహిరంగ సంగమాలకు పురిగొల్పటం కాదా?

ఆలోచించండి. ఆవేశకావేశాలను దూరంగా ఉంచి ప్రశాంత మనస్సుతో నిర్మలహృదయంతో నిస్స్వార్థభావంతో ఆలోచించండి. ఈ బూతు భక్తి ఈ నాటి మానవ సమాజం సహించగలదా? నిశితంగా ఆలోచించండి.

ఇటువంటి పచ్చిబూతు గీతాల్ని, ఇటీవల ఆడవారు మహిళాసమాజాలనే పేరుతో, దేవాలయాల్లో చేరి తాళాలు మ్రోగిస్తూ, చప్పట్లు చరుస్తూ, చుట్టూ మగవారున్నారనే వివేకాన్ని కూడా విడనాడి "కమలాకుచ చూచుక కుంకమతో" అంటూ గొంతెత్తి గానం చేయడం సిగ్గుచేటు కాదా? స్తనాలు, వాటిపై మొనలు, ఆ మొనలచుట్టూ ఉన్న రంగును వర్ణించిన ఆ రోతగీతాన్ని భక్తితో ఆడవారు గానం చేయడం సమంజసమేనా? ఒక్కసారి ఆలోచించండి మహిళామణులు.

## కామయాగం

ఇంతవరకు వివరించిన ఈ "కమలాకుచ" శ్లోకంలో లక్ష్మీదేవి స్తనాలు, వాటిమొనలు, ఆ మొనలమీదవున్న

నల్లని శరీరపు రంగు కుంకుమరంగూ, ఆరంగును పులుముకొని నల్లని శరీరపు రంగు వర్ణించిన విధమే రీతగా గల కృష్ణుడు ఎర్రగామారినట్లుగ వర్ణించిన విధమే రీతగా భావిస్తున్నాం.

వేంకటేశ్వరుని ప్రేయసితో కామయాగం చేయించిన అన్నమయ్య శృంగార కీర్తనలో వర్ణించిన తీరును తిలకిస్తే తల తిరగక మానదు; ఏవగింపు కలగక తప్పదు. చదవండి ఈ క్రింది కీర్తన.

కామయాగము చేసెఁగలికి తన—
ప్రేమమే దేవతా ప్రీతిగాను ॥పల్లవి॥

"ఈ సుందరాంగి తన ప్రేమసర్వస్వాన్ని దేవతలకు సమర్పించి వారి అనుగ్రహంకొరకు మన్మథ యజ్ఞం చేసింది". అంటే ఆదేవతలు ఈమెతో సంభోగించి సంతృప్తిపడి అనుగ్రహిస్తారని భావం.

పొలుపలర సురత తాంబూల రసపానంబు
నలినాక్షి సోమపానంబుగాను
కలకలంబుల మంచి గళరవంబులమోఁత
తలకొన్న వేదమంత్రములుగాను ॥కామ॥

సురత సమయంలో సేవించే రసాన్ని సోమరసంగానూ సంభోగ సమయంలో వచ్చేధ్వనుల (రతికూజితాలు) ను వేదమంత్రాలు గానూ,

పఁడతి తన విరహతాపమునఁబుట్టినఁ యగ్ని
అడరి దరిగొన్న హోమాగ్నిగాను
ఒడఁబడిక సమరతుల నుదయించిన చెమటఁ
దడియుటేయది యవబృథంబుగాను ॥కామ॥

ప్రియుడి యెడబాటువల్ల కలిగిన విరహతాపము హోమాగ్నిగానూ, సమరతులవల్ల కలిగిన చెమటతో తడవటమే యజ్ఞంపూర్తయిన తర్వాత ఆచరించే స్నానజలంగానూ,

తనరఁగుచముల రుచులు దంతా (త?) క్షతక్రీడ
నను పైన పశుబంధనంబుగాను
యెనసి శ్రీ తిరువేంకటేశ్వరునిపొందు
ఘనమైన దివ్య భోగంబుగాను ॥కామ॥

(12 సం - 223 సం)

అందమైన తన స్తనాలమీద పళ్ళతో కొరకగా ఏర్పడ్డ గంట్లు (దంతక్షతాలు)ను యజ్ఞంలో చంపబడే పశువుకి కత్తితోపెట్టిన గాటుగానూ, వేంకటేశ్వరునివల్ల కలిగిన సంభోగ సుఖమే యజ్ఞఫలంగాను ఆసుందరి పొందినది.

సోమయాజి బట్టి సొడ్డెవేసినరంభ
మైధునంబు సల్పె మమత తోడ
క్రతువు చేయుఫలము కామంబునకుగాదె-

అని వేమన్న నిగడిస్తే, రంభదాకా దేనికి! ప్రేయసి ప్రియుడితో సంగమించటమే సరియైన యాగమని అన్నమయ్య నిరూపించాడు అతిశయిరిచిన తన కామదాహంతో.

## సమరతి

శశజాతి పురుషుని లింగం ఆరంగుళాలపొడవు వుంటుం దని, మృగిజాతి స్త్రీయొక్క యోనికూడా ఆరంగుళాల లోతు వుంటుదని వారు యిరువురు కలిసి రతి చేసుకున్నట్లయితే అది సమరతి అవుతుందని వాత్స్యాయనుడు అంటాడు. అంటే ఒకే పరిమాణంలోఉన్న కామజనాంగాలుగల కామినీకాముకులు రతి కేళి సలిపినట్లయితే పరిపూర్ణమైనసుఖాన్ని పొందగలుగుతారనీ, దానినే సమరతి అంటారని భావం. వా॥కా॥సూత్రాలు-68 పేజి.

## సంభోగం

కౌగలించుకోటం, ముద్దుపెట్టుకోటం, గిచ్చటం,కొరక టం, రతికి ఉత్సాహ పరచటం, చిరుదెబ్బలు కొట్టటం, పర స్పరం మాట్లాడుకోటం, జరిగిన తర్వాత సంభోగం ప్రారం భించాలని, యోనిలో లింగాన్ని ప్రవేశపెట్టడమే సంభోగమని, కామశాస్త్రం వివరిస్తుంది. ఆ వివరణలో సమరతుల అనంతరం ఆచరించ వలసింది పురుషాయితం ఒకటి. అదే ఈ సుప్రభాత శ్లోకంలో భక్తులు గమనించ వలసిన ముఖ్యవిషయం.

శ్లో॥ మాతస్స మస్త జగతాం మధుకైటభారేః
వక్షోవిహారిణి మనోహరదివ్యమూర్తే।
శ్రీస్వామిని శ్రితజనప్రియ దానశీలే
శ్రీవేంకటేశదయితే తవసుప్రభాతమ్॥

"అన్నిలోకాలకూ తల్లివి. ఎల్లప్పుడూ విష్ణుమూర్తి వక్ష స్థలముపైన విహరించేదానవు. మనోహరమైన ఆకారం కలదానవు. ఆశ్రయించినవారి కోర్కెలను తీర్చేదానవు. వేంకటేశ్వరుని ప్రియురాలవైన ఓ లక్ష్మీదేవీ! నీకు శుభోదయం అగుగాక!" అనేది ఈ శ్లోక తాత్పర్యం.

సమస్తలోకాలకూ తల్లి అయిన లక్ష్మి ఎల్లప్పుడూ విష్ణుమూర్తి వక్షస్థలంమీద విహరిస్తున్నట్లుగా ఈ శ్లోకం వివరిస్తుంది. కామశాస్త్రంలో దీనిని పురుషాయితం అంటారు.

## పు రు షా యి తం

పురుషుడు అనేక రకాల బంధాలు ఉపయోగించి, అనేక పర్యాయాలు రతిసల్పి అలసిపోయినప్పుడు స్త్రీ పురుషాయితం చేయడానికి మొదలుపెట్టాలనీ - పురుషుడు వెల్లకిలా పండుకొని ఉన్నప్పుడు స్త్రీ ఆపురుషుడిమీద బోర్లగా పండుకొని, పురుషుడు చేసినట్లుగా సంపర్కం చేయడాన్ని పురుషాయితం అంటారనీ వాత్స్యాయన కామసూత్రాలు" (పేజి నెం. 98) తెలుపుతున్నాయి.

పురుషాయితం రెండురకాలు 1. బాహ్య పురుషాయితం 2. ఆభ్యంతర పురుషాయితం.

యువతీయువకులు సంపర్కానికి ముందు కామోద్రేకాన్ని కలిగించే ఆలింగన. చుంబన, నఖక్షత, దంతక్షత, స్తన మర్దన మొదలైన ఎనిమిది రకాల రతుల్ని స్త్రీ చేస్తే దాన్నే బాహ్య (వెలువల) పురుషాయితం అంటారనీ,

యువతీ యువకులు కామోద్రేక పూరితులై సంపర్కంలో మునిగి ఉన్నారనే విషయాన్ని తెలిపేదాన్ని అభ్యంతర పురుషాయితం (అభ్యంతర = లోపల, యోనిలింగాల మహాయుద్ధం) అంటారనీ 'వాత్స్యాయన కామ సూత్రాలు' (పేజి నెం. 98) తెలుపుతున్నాయి. ఆ అభ్యంతర పురుషాయితాన్ని వివరించేదే శ్రీ వేంకటేశ సుప్రభాతం లోని ఈ శ్లోకం.

అలాగే ఈ శ్లోకంలోని మాత అనే పదం ఉపయోగించడం జరిగింది. మాత అనే పదానికి గర్భం ఇమిడి ఉండేది అని అర్థం. అంటె గర్భం ధరించి సంతానాన్ని ప్రసాదించి లోకాన్ని వృద్ధి చేసేది అన్నమాట. ఈమెనే మహామాత, మహాలక్ష్మి, మహాకాళి, సరస్వతి, ప్రకృతి అని వ్యవహరిస్తారు.

ప్రకృతి గర్భం ధరించడానికి కారణం పురుషుడు. ఆ పురుషుడే ఈ శ్లోకంలో విష్ణుమూర్తి. అతడి వక్షస్థలం మీద ఎల్లప్పుడూ తల్లి విహరించడమంటే సంతానానికి కారణమైన సంపర్క కార్యక్రమంలో మునిగి ఉన్నదని తాత్పర్యం. అంటే ఆడమగ కలిసి ఉన్న ఆకారం. అదే మనస్సును హరించే సుందరమైన ఆకారం. అర్ధ నారీశ్వరుడనే పదానికి కూడా పార్వతీ పరమేశ్వరులిరువురూ సంతాన కారణమైన సంభోగ శృంగార సుందర బంధంలో ఉన్నారనే భావమే గాని మరొకటి కాదు. ఇదే విషయాన్ని గురించి

## వాగను శాసనుని శాసనం

ఇదే భావాన్ని ఆదికవి, వాగను శాసనుడను బిరుదులు గల నన్నయ్య భట్టారకుడు తన భారత ఆంధ్రీకరణకు ఆరం

థంలో చేసిన ప్రార్థనా శ్లోకం ద్వారా ఋజువు చేశాడు. అందుకు నిదర్శనంగా ఈ క్రింది శ్లోకాన్ని, దాని భావాన్ని పరిశీలించిన లక్ష్మి విష్ణుమూర్తి రొమ్ముమీద విహరించడమంటే ఏమిటో అర్థంకావడమే గాక, అర్ధనారీశ్వరుల, బ్రహ్మ సరస్వతుల రహస్యం కూడా బయటు పడుతుంది.

శ్లో॥ శ్రీ వాణీ గిరిజాశ్చిరాయ దధతో వక్షోముఖాంగేషు యే
లోకానాం స్థితిమావహన్త్య విహతాం స్త్రీపుంస యోగోద్భవాం
తే వేదత్రయ మూర్తయ స్త్రిపురుషా స్సంపూజితా వస్సురై
ర్ధ్యాయాసుః పురుషోత్తమాబ్జ భవ శ్రీ కంఠనాశ్శ్రేయసే.

తా॥ లక్ష్మి, సరస్వతి, పార్వతులను రొమ్ము, నోరు, శరీరాల్లో శాశ్వతంగా ధరించిన వారై, ఎవరైతే స్త్రీ పురుషుల సంపర్కం చేత పుట్టినట్టి నిర్వివాదమైన ప్రాణుల సృష్టి పద్ధతిని తెలుపుతున్నారో, మూడు వేదాల చేత చెప్పబడ్డ ఆకారంగల దేవతలతో పూజింపబడుచున్నారో ఆ విష్ణువు, బ్రహ్మ, శివుడు అనే ముగ్గురు పురుషులు నీకు శుభాన్ని కలిగించెదరు గాక!

లక్ష్మీదేవిని విష్ణుమూర్తి రొమ్ము మీద ఎక్కించుకున్నాడు. సరస్వతిని బ్రహ్మ నోటిలో పెట్టుకున్నాడు. పార్వతిని శివుడు సగం శరీరంలో అతికించుకున్నాడు. ఈ ముగ్గురూ స్త్రీపురుషుల సంపర్కంవల్లనే సంతానం కలుగుతుందనీ, అదే నిజమనీ, ఆ విషయంలో వాదోపవాదాలకు తావులేదని తెలుపుతున్నారు.

లక్ష్మిని విష్ణుమూర్తి రొమ్ముమీద ఎక్కించుకున్నాడంటే వాత్స్యాయన కామసూత్రం ప్రకారం అది పురుషాయిత మని

తెలుస్తుంది. ఈశ్వరుడు పార్వతిని సగం శరీరంలో అతికించు కున్నాడంటే - రెండు అరసున్నాలు కలిసి ఒక నిండుసున్న అయినట్లుగాను, పార్వతీ పరమేశ్వరులు ఒకరినొకరు పెనవేసు కున్న లతావేష్టిత బంధంగాను ( చెట్టుకు తీగ చుట్టుకోవడం ) అర్థం చేసుకోవచ్చు. కాని, బ్రహ్మ సరస్వతిని నోట్లోపెట్టు కున్నాడు - అనే విషయం అర్థం చేసుకోవడం కష్టమే. పెళ్ళాన్ని నోట్లో పెట్టుకుని, ఆ బ్రహ్మ సృష్టి కార్యాన్ని ఏ విధంగా సాగిస్తున్నాడో ఆ ఆదికవి, వాగనుశాసనుడైన నన్నయ గారికే తెలియాలి.

ఈ వివరణవల్ల విష్ణుమూర్తి వక్షస్థలంపైన లక్ష్మి ఎల్ల ప్పుడూ విహరించడమంటే అది క్రీడించడమని, ఆ క్రీడ సంభోగ సంబంధమైన పురుషాయిత క్రియ తప్ప మరొకటి కాదని స్పష్టమైంది.

కొత్తగా పెళ్లైన యువతీయువకులు ఏకాంతంలో తెలుసు కోవలసిన కామశాస్త్ర విషయాన్ని భక్తి అనే పేరుతో చలామణి అవుతున్న వేంకటేశ్వర సుప్రభాతంలో ప్రచారం చేయడం అమానుషం. ఇటువంటి కామశాస్త్ర ప్రచారం వల్ల పవిత్రమను కునే భక్తి పెరుగుతుందో, అవినీతి అనుకునే బూతు అధికమవు తుందో పాఠకులు గమనించాలి.

"అమ్మా ! నీవు ఎల్లప్పుడు మా తండ్రిపై నెక్కి క్రీడిస్తూ ఉంటావు. అటువంటి నీకు శుభం కలగాలి." అని తల్లితో ఎంతటి మూర్ఖుడైన అనగలడా ? భక్తుడు కన్న తల్లికన్న దేవ తను ఉన్నతంగా భావిస్తాడు. అటువంటి ఉన్నతమైన దేవతను,

తల్లికన్న మీదు మిక్కిలి గొప్పదిగా భావించే దేవతను "ఎల్ల ప్పుడూ విష్ణుమూర్తి రొమ్ముపైన క్రీడించే నీకు శుభం కలగాలి." అనే మాట భక్తుడనవలసిందేనా ? అలా అనడం భక్తి అనిపించు కుంటుందా ? ఆలోచించండి.

ఆకలి బాధతో అల్లాడుతున్నవాడు భోజనం చేస్తున్న వాడి దగ్గరకుపోయి చేయి చాపిన విధంగా, ఎల్లప్పుడు ఎడ తెరిపి లేకుండా సంభోగ శృంగారంలో మునిగి, కిందా మీదా పడుతున్న దేవతను భక్తుడు - అమ్మా నీవు; ఆశ్రయించినవారి కోర్కెలు తీరుస్తావమ్మా ! అనడంలో గల అర్థమేమిటి? మొదటి వాణ్ణి వదలి ఈ భక్తుడు తన అవసరాన్ని తీర్చమనేనా ?

ఆలోచించండి భక్తి బండారం బయట పడుతుంది.

అటువంటిదే మరొకటి. కొంచెం శ్రద్ధగా పరిశీలించండి.

శ్లో॥ నాభౌ శుద్ధసరోజ వక్త్రి విల సద్బంధూక పుష్పారుణం
భాస్వద్భాస్కర మండలం తదుదరే తద్యోని చక్రం మహత్
తన్మధ్యే విపరీత మైథున రతప్రద్యుమ్న సత్కామినీ
పృష్ఠంస్యాత్తరుణార్క కోటి విలస త్తేజస్స్వరూపాం భజే.

(శ్రీఛిన్నమస్త దేవీస్తోత్రమ్)

తా॥ మధ్యయందు ఎర్రని మంకెన పూవు, దానిపైన సూర్యమండలం మాదిరిగా ప్రకాశించే తెల్లతామర పద్మం, ఆ పద్మం మధ్యలో పెద్ద చక్రంవలె వికసించిన (వెడల్పైన) యోని, ఆ యోనిమధ్య పురుషాయితక్రియలో సంభోగం

చేస్తున్న మంచి బలం కల కామిని వెనుక భాగం ఉంది. అది కోటి బాల భాస్కరుల కాంతినే ఆకారంగా ధరించినది. అటు వంటి పృష్ఠ (వెనుక) భాగం కల యోగినికి నమస్కరిస్తాను_ అంటున్నాడు భక్తుడు.

పై శ్లోకంలో భర్తతో పురుషాయితం చేస్తున్న లక్ష్మీ దేవికి భక్తుడు శుభోదయాన్ని పలికితే, ఈ శ్లోకంలో వివరించ డానికి వీలుకాని పద్ధతిలో పురుషాయితం చేస్తున్న కామిని పృష్ఠ (వెనుక) భాగానికి భక్తుడు నమస్కరిస్తా నంటున్నాడు. ఇది కూడా భక్తి లక్షణమేనా ? కామాతి శయంతో ఆభ్యం తర పురుషాయితంలో ఆనందించే స్త్రీ పృష్ఠానికేనా పూజ ఆలోచించండి.

అదే విధంగా శ్రీ శంకర భగవత్పాద కృత 'స్తోత్ర రత్నములు' లోని 'కనకధారా స్తోత్రమ్' మొదటి శ్లోకం, ఆ శ్లోక భావాన్ని కూడా గ్రహించండి.

శ్లో॥ అంగం హరేః పులకభూషణ మాశ్రయంతీ
భృంగాంగ నేవ ముకుళాభరణం తమాలమ్
అంగీకృతాఖిల విభూతి రపాంగ లీలా
మాంగల్యదాస్తు మమ మంగళదేవతాయాః

తా॥ పులకరించడం వల్ల అందంగా ఉన్న శ్రీహరి శరీరాన్ని ఆడుతుమ్మెద మొగ్గలతో అలంకరింపబడ్డ చీకటి చెట్టువలె ఆశ్రయించి ఉన్నదయి, సకల సంపదలను శరీరంగా చేసుకున్న మంగళదేవత అయిన శ్రీ మహాలక్ష్మి క్రీగంటి చూపు నాకు శుభపరంపరలను ఇచ్చేది అగుగాక !

తమాల వృక్షమంటే చీకటి చెట్టు. విష్ణుమూర్తి శరీరం రంగు డాకూ అటువంటిదే. అంటే, నల్లని తుమ్మెదలు చీకటి చెట్టును అంటుకుని ఉన్నట్లుగా తుమ్మెదల వంటి నల్లని శరీరం రంగుగల శ్రీ మహాలక్ష్మి, నల్లని శరీరం రంగుగల శ్రీహరిని కౌగలించుకున్నది. అని భావం. (నలుపులో నలుపూ, వలపులో వలపూ, దానిలో అది ఏకమైపోయాయన్నమాట) అటువంటి లక్ష్మి క్రీగంటి చూపు నాకు శుభపరంపరలను ఇచ్చుగాక ! అంటున్నాడు భక్తుడు.

శ్రీహరిని కౌగలించుకొన్న లక్ష్మి క్రీగంటి చూపు భక్తుడికి శుభపరంపరల్ని ఇవ్వడమంటే అర్థం ?

పురుషాయితంతో కామయాగం పూర్తి అవుతుంది. ఆ యాగంలో సామగ్రిని అన్నమయ్య వివరిస్తున్నాడు:

ప్రతిలేని పూజ తలఁపగఁ గోటిపుణుగులై
అతివ పరవశము బ్రహ్మానందమాయ ॥పల్లవి॥

పురుషునితో సాటిలేని సురత విధానం ఆలోచించగా కోటి రెట్లుగా ఆ స్త్రీ (పొందిన) మైమరపు (చేతకలిగిన) ఆనందమనే బ్రహ్మలో ఐక్యం చేసింది.

మానినీ మణి మనసు మంచి యాసనమాయ -
నానంద బాష్ప జలమర్ఘ్యాదు లాయ -
మీనాక్షి చనుదోయి మించు దీపములాయ -
నానన సుధారసం బభిషేకమాయ ॥ప్రతి॥

అందమైన తన ప్రేయసి మనస్సే ఆసనం (పీట). ఆమె ఆనంద బాష్పాలే అర్ఘ్యపాద్యాదులు. ఆమె రెండు నేత్రాలే వెలుగుతున్న దీపాలు. ఆమె అధరామృతపానమే అభిషేకము.

మగువ చిరునవ్వులే మంచి క్రొవ్విరులాయ
తగుమేని తావి చందనమలదుటాయ
నిగనిగని తను కాంతి నీరాజనంబాయ
జగడంపుటలుకలు పచారంబు లాయ ॥ప్రతి॥

ప్రేయిసి చిరు నవ్వులే తెల్లమల్లె పువ్వులు. ప్రేయిసి శరీరపు సువాసనలే మంచి గంధపు పూతలు. ప్రేయసి శరీరపు కాంతులే హారతి. ప్రేయిసి ప్రణయ కలహాలే వింజామరలు.

ననుపైన పొందులే నైవేద్య తతులాయ
తనివోని వేడుకలు తాంబూల మాయ
వనిత తిరువేంకటేశ్వరుని కౌఁగిటఁజేయు -
వినయ వివరంబుల రవిరి మొక్కులాయ ॥ప్రతి॥

( 12 సం - 801కీర్తన )

ఓ చెలీ ! ఈ సుందరి వేంకటేశ్వరుని కౌగిలిలో గ్రుచ్చు కొన్నది. పారవశ్యం చేత సగం విచ్చిన పువ్వు మాదిరిగా అయింది. అతడు ఈమెతో తనివితీర ఉపరతుల్ని తాంబూలంవలె ఆరగించాడు. అతిశయించిన మోహంతో రక రకాల రతిబంధాలను నైవేద్య పరం పరలుగా అనుభవించాడు.

భగవంతుడైన శ్రీ వేంకటేశ్వరుడు ప్రేయిసిని కౌగి లించుకొన్నాడు. ఆమె సగం మైమురచి లొంగిపోయింది.

అప్పుడతడు ఆ ప్రేయసిని చుంబన, నఖక్షత, దంతక్షత, స్తన మర్దన, అధరపాన గాఢాలింగనాదులతో అనుభవించాడు. అంతటితో తృప్తిచెందక హద్దుమీరిన ప్రేమతో బంధోప బంధాలనే సురత ప్రబంధాలతో పారవశ్యం చెందాడు.

## మంగళం

పూజ పూర్తయాక మంగళం పాడటం మామూలే, ఇది కామ పూజ కనుక, లక్ష్మీదేవితో సంభోగిస్తున్న వేంకటేశ్వరు నికి మంగళం పలుకుతున్నాడు భక్తుడు.

శ్లో॥ శ్రీ వైకుంఠ విరక్తాయ
స్వామి పుష్కరణీ తటే।
రమయా రమమాణాయ
వేంకటేశాయ మంగళం॥

(ఇది శ్రీ వేంకటేశసుప్రభాతమందలి మంగళా శాసనం లోని (పన్నెండో శ్లోకం)

తా॥ భోగ భాగ్యాలకు నిలయమైన వైకుంఠపురం పై విరక్తికలిగి స్వామి పుష్కరిణి అనే పేరుగల చెరువుగట్టుమీద లక్ష్మీదేవితో శృంగార చేష్టావిశేషాలతో క్రీడించే శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళమగుగాక !

భారతీయ సంప్రదాయంలో ఏ పనినైనా పూజతో ప్రారంభించటం ఆ పని పూర్తయాక మంగళం పాడటం రివాజే. ఆ రివాజు ప్రకారమే ఈ శ్లోకంలో చెరువు గట్టుమీద లక్ష్మీ

దేవితో సంపర్కం చేస్తున్న విష్ణుమూర్తికి మంగళం అగుగాక అంటున్నాడు భక్తుడు.

రతికి మంగళహారతి ఇస్తున్నాడు గనుక, భక్తులందరు కళ్ళు కద్దుకోండి. తరిస్తారు.

భోగభాగ్యాలకు నిలయమైన వైకుంఠపురంపైన విరక్తి కలగడానికి గల కారణాన్ని, శేషాద్రికి చేరిన విశేషాన్ని, గురించి తెలుసుకుందాం.

## వైకుంఠవాసుడు శేషాద్రికి చేరిన కథ

బ్రహ్మ విష్ణు మహేశ్వరులలో ముక్తినివ్వగల సమర్థుడెవరూ ? అనే సందేహం కశ్యపాది మహామునులకు కలిగింది ఆ విషయాన్ని ప్రత్యక్షంగా చూచి నిర్ణయించమని భృగ మహర్షిని నియమించారు. అతడు ముందుగా బ్రహ్మలోకానికి వెళ్లాడు. అక్కడ బ్రహ్మ సరస్వతిలో లీనమై, సంగీత గానామృతంలో మునిగి ఉండటం వల్ల భృగువు రాకను గమనించలేదు. (భార్యలో లీనమైన వాడు పర పురుషుని రాకనెలా గమనిస్తాడు ?) అప్పుడు భృగువు నీకు భూలోకంలో పూజలేకుండా పోవుగాక ! అని శపించి కైలాసానికి వచ్చాడు.

కైలాసంలో పరమశివుడు ఏకాంతమందిరంలో భరించరాని ఉద్రేకంతో పార్వతితో శృతిమించిన సంభోగశృంగార క్రీడలో .కిందామీద పడుతున్నాడు. ఆ సమయంలో భృగువు సరాసరి ఆ యిరువురి సంగమ ప్రదేశానికి వెళ్లి నిలుచున్నాడు. అప్పుడు పార్వతిచూసి సిగ్గుపడి పైనున్న పరమశివుణ్ణి ప్రక్కకు

నెట్టి చాటుకు పారిపోయింది. ఉద్రేక పూరితుడైన శివుడు "చెప్పా పెట్టకుండా లోనికెందు కొచ్చావు? భార్యా భర్త లేకాంతంలో ఉన్నప్పుడు రాకూడదని తెలియదా?" అని బండ బూతులు తిట్టగా "నీ గుణమంతా చీకటే (తమస్సు) అదే నీకు ప్రధానం. లింగానికి తప్ప నీ అంగానికి పూజ లేకుండా పోవుగాక ! అని భృగువు తిరిగి శివుణ్ణి తిట్టటం, 'నీవు వెధవా, అంటే 'నీవు వెధవన్నర వెధవవు' అన్న విధంగా ఒకరినొకరు తిట్టుకోవడం జరిగింది.

ఆ కోపంతో భృగువు వైకుంఠానికి ప్రయాణమై విష్ణుమూర్తి దగ్గరకు వెళ్లడం, విష్ణువు లక్ష్మిని వక్షస్థలంపై నెక్కించుకుని ఆదిశేషుని మీద ఆనందించడం చూచిన భృగువు పట్టరాని కోపంతో విష్ణుమూర్తి వక్షస్థలంపైన తన్నడం, ఆ తన్నుకు అదిరిపోయిన లక్ష్మి వైకుంఠాన్ని వదిలివేసి కలియుగంలో కాలు పెట్టటం జరిగింది.

ఆదిశేషునిపైనే గాక, వైకుంఠ పట్టణంలో ఉన్న ప్రధాన గృహానికి ఎడమ ప్రక్కనగల మందార చెట్ల తోపులో అమృత సరస్సు (మంచినీళ్ల చెరువు) సమీపంలో ఉన్న చంద్రకాంత శిలలతో నిర్మించిన అరుగుమీద కలువపూల పాన్పుపైన లక్ష్మీ దేవితో క్రీడిస్తూ కాలం గడిపే విష్ణుమూర్తి వైకుంఠపురంపైన విరక్తి చెంది, క్రీడించడానికి లక్ష్మి లేకపోవడంవల్ల తానుకూడా వైకుంఠం నుండి భూలోకంలో ఉన్న శేషాద్రికి చేరి, చెరువు గట్టు మీద చెలియతో సురతక్రీడ సాగించాడని తెలిపేదే ఈ శ్లోకం.

భృగుమహర్షి విష్ణుమూర్తిని తన్నడం వల్ల విష్ణుమూర్తికి కలిగిన కష్టంగానీ, నష్టంగానీ ఏమీలేదు. వైకుంఠపురంలో మంచినీళ్ల చెరువుగట్టుమీద క్రీడించేవాడు శేషాద్రికి చేరి చెరువు గట్టుమీద లక్ష్మితో సురత క్రీడ సాగిస్తున్నాడు. అంతే, అక్కడ అమృత సరస్సు, ఇక్కడ స్వామి పుష్కరిణి. ఎటొచ్చీ నిరంతరం విష్ణుమూర్తికి శుభాన్ని పలుకుతున్న భక్తుణ్ణి గురించి ఆలోచించాలి.

ఈ రోజుల్లో దేవుళ్లను ప్రార్థించే భక్తులెవరూ దేవుళ్లకు మేలు కలగాలని పూజించరు. దేవుడే వారి కష్టాల్ని పోగొట్టి సుఖాలు కలిగిస్తాడనే భావంతోనే పూజిస్తారు. దేవుళ్లకు జయం కలగాలనీ, శుభం కలగాలనీ భక్తులు ప్రార్థించడానికి గల కారణం గతంలో వివరించడం జరిగింది. పాఠకులు గమనించగలరు. (చూ. తాపీవారి దేవాలయాల మీద బూతు బొమ్మ లెందుకు?)

ఈ సందర్భంలో పాఠకులు మరొక్క ముఖ్య విషయాన్ని కూడా గమనించాలి. అదేమంటే - మానవుడు భగవంతుడి చేత సృష్టింపబడ్డవాడు కాడనీ, భగవంతుడే మానవుడిచేత సృష్టింపబడ్డాడని గమనించాలి. భగవంతుడనే వాడు లేడనీ, ఆ పేరుతో ప్రచారం చేయబడే దంతా పచ్చి బూతు తప్ప నీతి కాదని గమనించాలి. స్వార్థపరుడైన మనిషి దుష్టులు, దుర్మార్గులు అయిన రాముడు, పరశు రాముడు, కృష్ణుడు లాంటి వారికే దేవుళ్లని పేర్లుపెట్టి అమాయకులను వంచిస్తున్నాడు.

## తారుమారు

దేవుడనేవాడు ఉండటం యదార్థమైతే, ఏ భక్తుడయినా "దేవుడు నన్ను స్మరించుగాక !" అనగలడా ? దేవుడు మానవుణ్ణి స్మరించాలనడంవల్ల దేవుడు మానవ సృష్టి అనే యదార్థ విషయం వెల్లడి కావడం లేదా ? ఆలోచించండి. ఆ విషయాన్ని ఋజువు చేసేదే ఆది శంకరాచార్యుల వారు వ్రాసినట్లుగా చెప్పబడుతున్న ఈ క్రింది 'శ్రీరామ కర్ణామృతం', ప్రథమాశ్వాసం లోని 26 వ శ్లోకం. దాని భావం గమనించండి.

శ్లో॥ వైదేహీం ముదితోభిజాతపులకాం గాఢం సమాలింగయన్
వామేన స్తన చూచుకం పులకితం వామం కరేణ స్పృశన్
తత్వం దక్షిణ పాణినా కలితయా చిన్ముద్రయా బోధయన్
రామో మారుతి సేవిత స్మరతు మాం సామ్రాజ్య సింహాసనే

తా॥ "సామ్రాజ్య సింహాసన మందు కూర్చుని, ఎడమ తొడపైన శరీరం పులకరిస్తుండగా కూర్చుని ఉన్న సీతను సంతోషముతో చూస్తూ, ఎడమ బాహువుతో గట్టిగా కౌగలించుకుంటూ, ఎడమ చేతితో పులకరించిన ఆ సీత ఎడమ స్తనంపైనున్న మొనను స్పృశిస్తూ (నలుపుతూ), కుడిచేతితో కూర్పబడ్డ జ్ఞానముద్రచేత తత్వాన్ని బోధిస్తూ, ఆంజనేయునితో పూజింపబడుతున్న రాముడు నన్ను స్మరిస్తూ ఉండుగాక !"

ఈ శ్లోకంలో "రాముడు నన్ను స్మరిస్తూ ఉండుగాక !" అంటున్నాడు భక్తుడు. ఎటువంటి రాముడు ? సామ్రాజ్య సింహాసనం మీద కూర్చుని, సీతను తన ఎడమ తొడమీద

కూర్చోబెట్టుకుని, ఎడమ చేతితో గట్టిగా కౌగలించుకొని, ఆమె ఎడమ స్తనంపై నున్న మొనను స్పృశిస్తూ సీతకు కామోద్రేకాన్ని కలిగిస్తున్నాడు రాముడు. అటువంటి రాముడు నన్ను స్మరిస్తూ ఉండుగాక! అందరూ గ్రహించవలసిన తత్వం ఇదే. ఇంత కన్న మీరు గ్రహించవలసింది మరొకటి లేదని కుడి చేతితో కూర్పబడ్డ జ్ఞానముద్రను చూపిస్తున్న రాముడు నన్ను స్మరిస్తూ ఉండుగాక! ఆంజనేయునితో సేవింపబడుతున్న రాముడు నన్ను స్మరిస్తూ ఉండుగాక! అంటున్నాడు భక్తుడు.

సామ్రాజ్య సింహాసనం అంటే అనేకమంది పెద్దలు, అనేక మంది సామంతులు, రాజగురువులు, ప్రజలతో నిండి ఉండేదికదా! అటువంటి సింహాసనం పైన రాముడు కూర్చుని తన ఎడమ తొడమీద సీతను కూర్చోబెట్టుకొని గట్టిగా కౌగలించుకోవడం, ఆమె ఎడమ స్తనాగ్రాన్ని స్పృశించడం, ఆమె శరీరమంతా పులకరించడం, ముందు ఆంజనేయుడు; వెనుక తమ్ముళ్లు, సభలో ఉన్న ప్రజలు చూస్తూ ఉండగా రాముడు సీతతో సిగ్గుమాలిన ఆ పని చేయడం భక్తి అనిపించుకుంటుందా? అటువంటి రాముడు జ్ఞానముద్రతో తత్వాన్ని బోధించడమంటే అర్థం ఏమిటి? అటువంటి బహిరంగ రతి జరుపుతున్న రాముణ్ణి భక్తుడు "నన్ను స్మరిస్తూ ఉండుగాక" అనడంలోగల భావమేమిటి? రాముడు గొప్పవాడనా? లేక ఈ శ్లోకం వ్రాసిన రామ భక్తుడు గొప్పవాడనా? కాక నీ పని పూర్తయ్యాక నేను కూడా ఒకడిని ఉన్నాను అనే విషయం గుర్తుంచుకోమని సీతతో రతి జరపటానికి ప్రయత్నిస్తున్న రాముణ్ణి హెచ్చరించటమా? ఆలోచించండి.